**విలేకరులు కావలెను**
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

# విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శనివారం17-05-2025 | సంపుటి : 11 | సంచిక : 114 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

## అంతర్జాతీయ యోగాడేపై సీఎం చంద్రబాబు సమీక్ష..

### అధికారులకు కీలక ఆదేశాలు



అమరావతి: అంతర్జాతీయ యోగాడేపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏపీ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మే 21వ తేదీ నుంచి జూన్ 21వ తేదీ వరకు యోగా మంత్‌ను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి గ్రామంలో యోగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా డే చరిత్రలో నిలిచి పోవాలని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖపట్నం పర్యటనను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రికార్డు సృష్టించేలా విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగాడేకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఏపీవ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నెలరోజుల పాటు యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు. విశాఖపట్నంలో లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగాసనాలు చేస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆర్కే బీచ్ నుంచి సముద్రతీరం పొడవునా లక్షల మందితో యోగా డే నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. యోగా డే అనంతరం కూడా ఏపీలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలని సూచించారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొనే అంతర్జాతీయ యోగాడే కార్యక్రమ నిర్వహణపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారుఅలాగే.. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇవాళ(శుక్రవారం) ఏపీ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇకపై రైతులతో బైబ్యాక్ ఒప్పందం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. రైతుల దగ్గర మిగిలిన పొగాకును కంపెనీలు కొనాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. క్వింటాల్‌కు రూ. 12,500 ధర చెల్లించాలని ఆదేశించారు. ధర తగ్గకూడదు, కొనుగోళ్లు ఆగకూడదని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తమ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఉపేక్షించేది లేదని, చర్యలకు వెనకాడబోమని హెచ్చరించారు. అధికారులు, ట్రేడర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించారు. కిలోకు రూ. 500 ధర తగ్గకుండా కోకో గింజల కొనుగోళ్లు చేయాలని అన్నారు. కోకో కొనుగోళ్లకు త్వరలో ఆయిల్‌పామ్ తరహా విధానం తీసుకురాబోతున్నామని ప్రకటించారు. తక్కువ ధరతో నష్టపోయిన మిర్చి రైతుల జాబితా రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు. సన్నరకాలు పండించేలా వరి రైతులను ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## 'ఆపరేషన్ సింధూర్' ద్వారా నయా భారత్ అంటే ఏంటో తెలిసింది: రాజ్‌నాథ్



భుజ్: గుజరాత్‌లోని భుజ్ వైమానిక స్థావరాన్ని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత ఆయన తొలిసారిగా అక్కడకు వెళ్లారు. అక్కడ ఆర్మీ, వాయుసేన, బీఎస్ఎఫ్ సిబ్బందితో రాజ్‌నాథ్ ముచ్చటించారు. ఈ పర్యటనలో రాజ్‌నాథ్‌తో పాటు ఎయిర్‌ఫోర్స్ చీఫ్ ఎ.పి. సింగ్ ఉన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో వాయుసేన ప్రధానపాత్ర వహించిందని ఆయన అన్నారు. ఎయిర్‌ఫోర్స్ ఎంతో ధైర్యం పరాక్రమం ప్రదర్శించిందని కొనియాడారు. కేవలం 23 నిమిషాల్లోనే ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశామని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వం ఉగ్రవాదులకు నూతన సందేశం ఇచ్చిందని తెలిపారు. భారత వాయుసేన స్థావరాలను పాక్ డ్రోన్లు ఏమీ చేయలేకపోయాయని.. బ్రహ్మోస్ క్షిపణి సత్తాకు పాక్ తలవంచక తప్పలేదని అన్నారు. "మన అత్యాధునిక ఆయుధాలు అన్‌స్టాపబుల్‌గా దూసుకెళ్లాయి. ఆపరేషన్ సింధూర్‌తో మన సత్తా ప్రపంచమంతా చూసింది. పాకిస్థాన్‌కు ఆర్థికసాయం చేస్తే ఉగ్రవాదులకు చేసినట్లే. పాక్‌కు ఆర్థికసాయంపై ఐఎంఎఫ్ పునరాలోచించుకోవాలి. ఉగ్రవాదులకు పాక్ సాయం చేస్తూ ప్రపంచానికి ముప్పు కలిగిస్తోంది. శాంతికి విఘాతం కలిగిస్తే ఉపేక్షించమని ఆపరేషన్ సింధూర్ ద్వారా నిరూపించాం.

## భారత్ వ్యూహాత్మక సత్తాను ఆపరేషన్ సిందూర్ చాటింది: అమిత్‌షా

న్యూఢిల్లీ: **(విజయ సారథి)** జాతీయ భద్రత, ఇంటెలిజెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పటిష్టతకు భారత ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో కొత్త మల్టీ–ఏజెన్సీ సెంటర్ అమిత్ షా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యూహాత్మక్మ వృద్ధి, నిర్వహణ సామర్థ్యాలకు 'ఆపరేషన్ సిందూర్' ఒక ఉదాహరణనని చెప్పారు. ఈ ఆపరేషన్ విజయవంతానికి ప్రధానమంత్రి మోదీ దృఢ సంకల్పం, కచ్చితమైన, సకాలంలో అందిన ఇంటెలిజెన్స్ సమాచారం, భారత సాయుధ బలగాల బ్యూరో (ఐబీ) ఆధ్వర్యంలో కొత్తగా ప్రారంభించిన మల్టీ ఏజెన్సీ సెంటర్ (ఎంఏసీ) పనిచేస్తుంది. దేశవ్యాపంగా ఉన్న వివిధ భద్రతా సంస్థలు, నిఘా ఏజెన్సీల మధ్య సమాచార మార్పిడి, సమన్వయానికి ఎంఏసీ కృషి చేస్తుంది. అంతర్గత, బహిర్గత ముప్పును అంచనా వేసి, ఆ ముప్పును నివారించేందుకు అవసరమైన రియల్ టైమ్ ఇంటెలిజెన్స్ షేరింగ్, సత్వర స్పందన మెకానిజం, ఇంటర్–ఏజెన్సీ సినర్జీ మెరుగుపరిచేందుకు ఈ వ్యవస్థ ఎంతో ఉపకరిస్తుందని అంచనా వేస్తున్నారు.



## భారత బలగాలు తిరుగులేని ధైర్య సాహసాలు ప్రదర్శించాయి



అమరావతి **(విజయ సారథి)**: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి యావత్ దేశాన్ని కదిలించిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. జాతీయ భద్రత కోసం జనసేన ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలుచేస్తున్నామనిఅన్నారు. బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం ప్రకటిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఇలాంటి సమయంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద మూలాలపై, వారికి సహకరిస్తున్న పాకిస్థాన్ ఆర్మీపై దాడులు చేసి ఉగ్రమూకలను అంతం చేసి తిరుగులేని ధైర్య సాహసాలను భారత బలగాలు ప్రదర్శించాయని పవన్ కల్యాణ్ చెప్పారు. భారత్‌కు రక్షణ కవచంలా నిలిచిన మన భద్రతా దళాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారతదేశానికి, మన రక్షణ బలగాల రక్షణ కోసం పూజలు చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. తమిళనాడులోని దేవసేనాని సుబ్రహ్మణ్య స్వామి వారి 6 షష్ట షణ్ముఖ ఆలయాల్లో, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 4 సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల్లో, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ వారి ఆలయంలో, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో, ఇతర ఆలయాలు, మసీదుల్లో, చర్చిల్లో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని వెల్లడించారు. జనసేన నేతలకు, జనసైని కులను మనస్ఫూర్తిగాధన్యవాదాలుతెలిపారు .మతాలకుఅతీతంగాఈ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్న నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకునేందుకు, ఉగ్రవాదాన్ని తుద ముట్టించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా, బలంగా నిలబడుదాం, భారత దేశపు ఐక్యతను చాటి చెబుదామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు

## రామ్మోహన్ నాయుడు కు ఘన స్వాగతం పలికిన జిల్లా నాయకులు, కలెక్టర్





కర్నూలు(విజయ సారథి):ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కి విచ్చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి,జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్ తదితరులు.





## వంశీకి రిమాండ్‌లో మరో రిమాండ్

ఏలూరు, మే 16**(విజయ సారథి)**: వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి నూజివీడు కోర్టు రిమాండ్‌లో మరో రిమాండ్ విధించింది. నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసుకు సంబంధించి జడ్జి కే శ్రావణి ముందు వంశీని పోలీసులు హాజరుపర్చారు. ఈ కేసులో వంశీకి ఈ నెల 29 వరకు న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఇదే కేసులో వంశీతో పాటు ఆయన ప్రధాన అనుచరడు ఓలుపల్లి మోహన్ రంగారావుకు కూడా రిమాండ్ విధించారు. మరోవైపు నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో వల్లభనేని వంశీపై పీటీ వారెంట్‌కు నూజివీడు కోర్టు అనుమతి ఇచ్చింది. వంశీకి 29 వరకు, మోహన రంగారావుకు 14 రోజుల పాటు నూజివీడు కోర్టు రిమాండ్ విధించింది.కాగా... వంశీని కేసులు వెంటాడుతూనే ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో అడ్డగోలుగా వ్యవహరించిన వైనంపై వంశీపై వరుసగా కేసులు నమోదు అవడంతో పాటు రిమాండ్ ఖైదీగా జిల్లా జైలులో కొనసాగుతున్నారు. ఇప్పటికే అతడు గన్నవరం టీడీపీ పార్టీ కార్యాలయంపై దాడి కేసులో 71వ నిందితుడిగా ఉన్నారు. ఆ కేసు నుంచి బయటపడేందుకు ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించిన కేసులో ఏ1గా ఉన్నారు. మరోవైపు భూకబ్జా కేసుకు సంబంధించి వంశీపై కేసు నమోదు అయ్యింది. ఈ కేసుపై దాదాపు 90 రోజుల విచారణ సాగింది. ఆ రెండు కేసుల్లో ఇప్పటికే వంశీకి బెయిల్ మంజూరు అయ్యింది. ఈరోజు విజయవాడ సీఐడీ కోర్టులో టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనకు సంబంధించి తీర్పు వెలువడనుంది. ఈ కేసులో బెయిల్ మంజూరు




అవుతుందా, లేక డిస్మిస్ చేస్తారా అనేది తెలియాల్సి ఉంది. ఈ పరిణామాల నేపథ్యంలో అనూహ్యంగా బాపులపాడు మండలంలో నకిలీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు వంశీపై కేసు నమోదు అయ్యింది. దీనికి సంబంధించి నిన్న (గురువారం) నూజివీడు కోర్టులో పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు. దీనిపై కోర్టులో హాజరుపర్చాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేయడంతో ఈరోజు ఉదయం విజయవాడ జిల్లా జైలులో ఉన్న వల్లభనేని వంశీని , ఆయన అనుచరుడు రంగాను నూజివీడు కోర్టులో హాజరుపర్చారు. కేసు విచారణ జరుగగా ఈనెల 29 వరకు వంశీకి రిమాండ్ విధించారు. దీంతజిల్లా జైలుకు తరలించారు. మరోవైపు వంశీపై గన్నవరం పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదు అయ్యింది. కొండపాలూరులో అక్రమ క్వారీ గ్రావెల్ తవ్వకాలపై కేసు నమోదు చేశారు

# సంపాదకీయం


శనివారం17-05-2025

## ఆత్మనిర్భర్ భారత్ సైనిక శక్తి

భారత సైన్యం ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సిందూర్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఖచ్చితమైన దాడులతో ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఈ ఆపరేషన్ భారత్ యొక్క రక్షణ విధానంలో కొత్త సిద్ధాంతానికి నాంది పలికిందని అమెరికా యుద్ధ నిపుణుడు జాన్ స్పెన్సర్ అభిప్రాయపడ్డారు. ఈ ఆపరేషన్ భారత్ యొక్క సార్వభౌమాధికారం, సైనిక సామర్థ్యం, మరియు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే దృఢమైన సంకల్పాన్ని ప్రపంచానికి చాటింది. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం అత్యాధునిక దేశీయ ఆయుధాలను ఉపయోగించి, పాకిస్థాన్‌లోని నాలుగు ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకొని కచ్చితమైన దాడులు జరిపింది. ఈ దాడులు పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా నిర్వహించబడ్డాయి, దీనిలో 26 మంది పౌరులు మరణించారు. శాటిలైట్ చిత్రాల ద్వారా దాడుల విజయాన్ని భారత సైన్యం ప్రపంచానికి చాటింది, దీనిలో సుమారు 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు నిర్ధారణ అయింది. ఈ ఆపరేషన్‌లో భారత్ యొక్క సైబర్ యుద్ధ సామర్థ్యం మరియు డ్రోన్ దాడులను తిప్పికొట్టే సాంకేతికత కూడా కీలక పాత్ర పోషించాయి. మొడరన్ వార్ ఇన్‌స్టిట్యూట్‌లో అర్బన్ వార్‌ఫేర్ స్టడీస్ చైర్‌గా ఉన్న జాన్ స్పెన్సర్, ఆపరేషన్ సిందూర్‌ను భారత్ యొక్క రణనీతి సంయమనం మరియు దృఢత్వానికి ఉదాహరణగా అభివర్ణించారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత్ కొత్త రెడ్‌లైన్‌లను గీసి, వాటిని కఠినంగా అమలు చేసిందని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాద దాడులను యుద్ధంగా పరిగణించి, దానికి తగిన ప్రతీకార చర్యలు తీసుకునే భారత్ యొక్క విధానం ప్రపంచానికి ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాక, ఈ ఆపరేషన్‌లో భారత్ ఏ దేశం యొక్క దౌత్య సాయం కోరకుండా, తన సార్వభౌమాధికారాన్ని స్వయంగా కాపాడుకుందని స్పెన్సర్ గుర్తించారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం ఫలితాలు స్పష్టంగా కనిపించాయి. రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ రూపొందించిన అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్‌లు, సైబర్ యుద్ధ సాంకేతికతలు ఈ ఆపరేషన్‌లో విజయవంతంగా పనిచేశాయి. ఆఖీఆూ మాజీ ఛైర్మన్ సతీశ్‌రెడ్డి ప్రకారం, ఈ ఆపరేషన్ భారత్ యొక్క స్వదేశీ సాంకేతికతలో పరిపక్వతను చాటింది. పాకిస్థాన్ డ్రోన్ దాడులను సమర్థంగా తిప్పికొట్టిన భారత సైన్యం, రక్షణ రంగంలో రూ.3 లక్షల కోట్ల బడ్జెట్‌తో మరింత బలోపేతం కానుంది. ఆపరేషన్ సిందూర్ గురించి భారత్ 70 దేశాల దౌత్యాధికారులకు వివరించింది, దీనిలో రక్షణ నిఘా సంస్థ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ రాణా కీలక పాత్ర పోషించారు. ఈ బ్రీఫింగ్ ద్వారా భారత్ తన రక్షణ విధానాన్ని మరియు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తీసుకున్న చర్యలను ప్రపంచ దేశాలకు స్పష్టం చేసింది. ఈ చర్య భారత్ యొక్క రణనీతి స్వయంప్రతిపత్తిని మరియు అంతర్జాతీయ సమాజంలో దాని స్థానాన్ని బలోపేతం చేసింది. ఈ ఆపరేషన్ ఫలితంగా పాకిస్థాన్ ఆర్థికంగా భారీ నష్టాన్ని చవిచూసింది. మూడు రోజుల్లో సుమారు 80 వేల కోట్ల రూపాయల నష్టం జరిగినట్లు అంచనా. పాకిస్థాన్ వైమానిక దళాలు, విమానాశ్రయాల మూసివేత, మరియు సైనిక సమీకరణ ఖర్చులు దాని ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచాయి. రాజకీయంగా కూడా, పాకిస్థాన్ సైనిక మేధావి జనరల్ అసిం మునీర్ అరెస్టు పుకార్లు మరియు అంతర్గత అస్థిరత దాని సవాళ్లను మరింత తీవ్రతరం చేశాయి. ఆపరేషన్ సిందూర్ భారత్ యొక్క రక్షణ సామర్థ్యం, స్వయంప్రతిపత్తి, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే దృఢమైన వైఖరిని ప్రపంచానికి చాటింది. జాన్ స్పెన్సర్ విశ్లేషణ ప్రకారం, ఈ ఆపరేషన్ భారత్‌లో కొత్త రక్షణ సిద్ధాంతానికి బీజం వేసింది, ఇది భవిష్యత్తులో ఉగ్రవాద దాడులను యుద్ధంగా పరిగణించి నిర్ణయాత్మకంగా స్పందించేలా చేస్తుంది. ఈ చర్య భారత్ యొక్క సైనిక, దౌత్య, ఆర్థిక శక్తిని ప్రపంచ రాజకీయ వేదికపై మరింత బలోపేతం చేసింది. భారతదేశ వాయు రక్షణ వ్యవస్థ వివిధ వాయు రక్షణ వ్యవస్థల సంక్లిష్ట కలయిక.. ఇజ్రాయెల్ ఐరన్ డోమ్, రష్యా ా-400 ఇందులో ఒక భాగం మాత్రమే. భారతదేశం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థలు భారతదేశం అభేద్యమైన రక్షణ కోటను నిర్మించడంలో సహాయపడ్డాయి. భారతదేశంలో డ్రోన్ పరిశ్రమ గణనీయంగా అభివృద్ధి చెందుతోంది. ఆపరేషన్ సింధురలో భారతదేశ డ్రోన్ల సామర్థ్యాలు నిరూపించబడ్డాయి. బెంగళూరుకు చెందిన ఆల్ఫా డిజైన్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, పరాస్ డిఫెన్స్, ఐజీ డ్రోన్స్ మొదలైన కంపెనీలు డ్రోన్ తయారీలో ప్రావీణ్యం కలిగి ఉన్నాయి. 550 కి పైగా డ్రోన్ కంపెనీలు ఉన్నాయి. 5,500 కంటే ఎక్కువ మంది డ్రోన్ పైలట్లు ఉన్నారు. 2030 నాటికి భారతదేశాన్ని ప్రపంచ డ్రోన్ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది. 2024-25లో భారత రక్షణ రంగం రికార్డు స్థాయిలో రూ.24,000 కోట్ల ఎగుమతి చేసింది. ఇప్పటివరకు ఇదే అత్యధిక ఎగుమతి. 2029 నాటికి ఎగుమతులను రెట్టింపు చేయడమే లక్ష్యం. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద రక్షణ ఎగుమతిదారుగా అవతరించడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది. భారతీయ కంపెనీలు ధనుష్ ఆర్టిలరీ గన్ సిస్టమ్, యంఙూ, బాటిల్ ట్యాంక్ అర్జున్, లైట్ స్పెషలిస్ట్ వెహికల్, హై మొబిలిటీ వెహికల్, ఒఅం తేజస్, అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్, లైట్ యుటిలిటీ హెలికాప్టర్, ఆకాష్ మిస్సైల్ సిస్టమ్, వెపన్ లొకేటింగ్ రాడార్, సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ రేడియో వంటి వివిధ రకాల ఆయుధ వ్యవస్థలను అభివృద్ధి చేశాయి. ప్రభుత్వం పరిశోధన-అభివృద్ధి (ఖీడఅ)లో భారీ పెట్టుబడి పెట్టడం, రక్షణ రంగంలోకి ప్రైవేట్ రంగాన్ని బహిరంగంగా ఆహ్వానించడం వల్ల ఈ ఫలితం లభించింది.

# హాంకాంగ్, సింగపూర్‌లో కోవిడ్ కేసుల

న్యూఢిల్లీ, మే 16, ఆసియా ఖండంలో కోవిడ్?19 మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. హాంకాంగ్, సింగపూర్ వంటి జనసాంద్రత అధికంగా ఉన్న నగరాల్లో కేసులు వేగంగా పెరుగుతున్నాయి. వేడి వాతావరణం సానుకూలంగా ఉన్నప్పటికీ, వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. దీనితో ఆరోగ్య అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ కొత్త వేవ్‌తో ఆసుపత్రుల్లో చేరికలు, తీవ్రమైన కేసులు, కొన్ని ప్రాంతాల్లో మరణాలు కూడా నమోదవుతున్నాయి. అధిక ప్రమాదంలో ఉన్న వ్యక్తులు బూస్టర్ డోసులు తీసుకోవాలని, ప్రజలు తమ టీకాలను తాజాగా ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. హాంకాంగ్‌లో కోవిడ్?19 కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి, ఇది 7 మిలియన్లకు పైగా జనాభా ఉన్న ఈ నగరంలో ఆందోళన కలిగిస్తోంది. హాంకాంగ్ సెంటర్ ఫర్ హెల్త్ ప్రొటెక్షన్ (సీహెచ్‌పీ) కమ్యూనికబుల్ డిసీజ్ బ్రాంచ్ చీఫ్ ఆల్బర్ట్ ఆయు ప్రకారం, మే 3 నుంచి ఒక వారంలో కోవిడ్ పాజిటివిటీ రేటు ఈ ఏడాదిలో అత్యధిక స్థాయికి చేరింది. ఈ వారంలో 31 తీవ్రమైన కేసులు, మరణాలతోసహా నమోదయ్యాయి. ఇది గత రెండేళ్లతో పోలిస్తే తక్కువ అయినప్పటికీ, వైరల్ లోడ్, ఆసుపత్రిలో చేరికలు గణనీయంగా పెరిగాయి. జనసాంద్రత అధికంగా ఉన్న ఈ నగరంలో వైరస్ వ్యాప్తి వేగంగా ఉండటం, సామాజిక దూరం, మాస్క్ ధరించడం వంటి జాగ్రత్తలను తిరిగి అమలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. సింగపూర్‌లో కూడా కోవిడ్?19 కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. మే 3 నుంచి ఒక వారంలో కేసుల సంఖ్య 28% పెరిగి 14,200కు చేరగా, రోజువారీ ఆసుపత్రి చేరికలు 30% పెరిగాయి. సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ దాదాపు ఒక సంవత్సరం తర్వాత ఈ డేటాను విడుదల చేసింది, జనాభాలో రోగనిరోధక శక్తి తగ్గడం, కొత్త వేరియంట్లు



వంటి కారణాలు ఈ పెరుగుదలకు దోహదపడినట్లు తెలిపింది. అయితే, 2020?21 మహమ్మారి సమయంలో కంటే తీవ్రమైన కేసులు లేదా విస్తృత వ్యాప్తి సూచనలు లేవని స్పష్టం చేసింది. సింగపూర్ అధికారులు ప్రజలను బూస్టర్ డోసులు తీసుకోవాలని, రద్దీ ప్రదేశాల్లో మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు. చైనాలో కూడా కోవిడ్ కేసులు పెరుగుతున్నాయి, దీనిని చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీసీడీసీ) నిశితంగా గమనిస్తోంది. మే 4 వరకు ఐదు వారాల్లో ప్రధాన ఆసుపత్రులలో పాజిటివిటీ రేటు రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగింది. ఇది గత వేసవిలో నమోదైన గరిష్ట స్థాయివైపు సాగుతోంది. చైనా యొక్క జీరో?కోవిడ్ విధానం ముగిసినప్పటికీ, కొత్త వేరియంట్ల వ్యాప్తి, రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల కేసులు పెరుగుతున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. చైనా అధికారులు టీకా కార్యక్రమాలను ముమ్మరం చేయడం, ఆసుపత్రి సౌకర్యాలను సిద్ధం చేయడం వంటి చర్యలను చేపడుతున్నారుఈ కొత్త వేవ్ సామాజిక, ఆర్థిక రంగాలపై కూడా ప్రభావం చూపుతోంది. హాంకాంగ్ గాయకుడు ఈసన్ చాన్ కోవిడ్ బారిన పడటం వల్ల తైవాన్‌లోని కావోసియుంగ్‌లో షెడ్యూల్ అయిన కచేరీలను రద్దు చేయాల్సి వచ్చింది, ఇది సాంస్కృతిక కార్యక్రమాలపై వైరస్ ప్రభావాన్ని చూపిస్తుంది. సింగపూర్‌లో ఆసుపత్రి చేరికలు పెరగడం వల్ల ఆరోగ్య వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతోంది, ఇది ఆర్థిక కార్యకలాపాలపై, ముఖ్యంగా పర్యాటకం, వాణిజ్య రంగాలపై ప్రభావం చూపవచ్చు. చైనాలో కేసుల పెరుగుదల, సప్లై చైన్‌లపై, అంతర్జాతీయ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది, ఎందుకంటే చైనా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ కొత్త వేవ్‌ను ఎదుర్కొనేందుకు ఆరోగ్య నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. బూస్టర్ డోసులు: 60 ఏళ్లు పైబడిన వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు తప్పనిసరిగా బూస్టర్ షాట్లు తీసుకోవాలి. హాంకాంగ్, సింగపూర్‌లో టీకా కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. రద్దీ ప్రదేశాల్లో మాస్క్ ధరించడం, సామాజిక దూరం పాటించడం వైరస్ వ్యాప్తిని తగ్గిస్తుంది. ఆసుపత్రి సన్నద్ధత: ఆసుపత్రులు అదనపు బెడ్స్, వెంటిలేటర్లు, ఆక్సిజన్ సరఫరాను సిద్ధం చేస్తున్నాయి. పరీక్షలు: స్వీయ?పరీక్ష కిట్లు, రెగ్యులర్ ఆర్‌టీ?పీసీఆర్ టెస్టింగ్‌ను పెంచడం ద్వారా కేసులను త్వరగా గుర్తించవచ్చు. భారత్‌లో ప్రస్తుతం కోవిడ్ కేసులు తక్కువగా ఉన్నప్పటికీ, ఆసియాలోని ఈ పరిణామాలు భారత ఆరోగ్య వ్యవస్థను అప్రమత్తం చేస్తున్నాయి. భారత్ 2020?2022లో కోవిడ్ మహమ్మారి సమయంలో గణనీయమైన నష్టాన్ని చవిచూసింది, దీనివల్ల టీకా కార్యక్రమాలు, ఆసుపత్రి సౌకర్యాలను మరింత బలోపేతం చేయడం అవసరం. భారత్‌లో కోవాక్సిన్, కోవిషీల్డ్ వంటి టీకాలు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయి. కానీ బూస్టర్ డోసులపై ప్రజల్లో అవగాహన పెంచడం, గ్రామీణ ప్రాంతాల్లో టెస్టింగ్ సౌకర్యాలను మెరుగుపరచడం కీలకం.

# బూట్లు కొనివ్వలేని పాకిస్తాన్ ఆర్మీ

న్యూఢిల్లీ, మే 16, (న్యూస్ పల్స్) దుర్భేద్యమైన ఆయుధ సంపత్తి ఉన్న భారత్‌ను చూసి.. సైన్యానికి కనీసం బూట్లు కొనివ్వలేని పాక్ వాతలు పెట్టుకోవడం హాస్యాస్పదంగా మారింది. భారత్ ప్రధానిని.. పాక్ ప్రధాని కాపీ కొట్టిన విధానం కామెడీగా తాయారైంది. పాక్ పైరసీ వ్యవహారం మరోమారు ప్రపంచదేశాలకు తెలిసిపోయింది..!ప్రపంచదేశాలు సైతం భారత్‌ను టచ్ చేయాలంటే వణికిపోయేలా మోదీ చుట్టూ అలంకరణలా మిగ్-29 యుద్ధవిమానాలతో పాటు శత్రువుల మిసైళ్లను క్షణాల్లోనే గాల్లో ధ్వంసం చేసే ా-400. ఇక మోదీ ఆరేంజ్ సీన్లు, స్పీచ్‌లు చూసి నిద్రపట్టని పాకిస్తాన్ ప్రధానమంత్రి.. పైరసీ కాపీలా మారిపోయారు. మోదీ సైనికులను కలిసి ఉత్సాహాన్ని నింపినట్లే.. ఈయన కూడా పాక్ సైన్యాన్ని కలిశారు. అదంపూర్‌లో మోదీ ఏం చేశారో.. షహబాజ్ షరీఫ్ అదే రిపీట్ చేయబోయి కాపీ మాస్టర్‌లా తయారయ్యారు. ఎయిర్‌బేస్‌లో మోదీ ల్యాండైతే? షరీఫ్ మాత్రం చుట్టూ ఎడారిలా ఉన్న ప్రాంతంలో హడావుడి చేశారు. ఓవైపు మిగ్-29, మరోవైపు ా-400తో మోదీ కనిపిస్తే.. పాక్ ప్రధాని మాత్రం కూలిపోయిన శకలాలు, పిల్లల ఎగ్జిబిషన్‌కి పెట్టిన డమ్మీ ఆయుధాల్లాంటి



వాటితో ఓవరాక్షన్ చేశారు. మోదీ సైనికుల్లో ఒకడిలా కలిపోయిన షేక్ హ్యాండిస్తే, షరీఫ్ సైతం ఈ సీన్‌ని కూడా కాపీ కొట్టి కామెడీ పండించారు. సెల్యూట్ సైనికా? మీ సేవలను దేశం ఎన్నటికీ మరవదికా.. అంటూ మోదీ అదిరిపోయే స్పీచ్ ఇచ్చారు. వందేమాతరం, వందేమాతరం అంటూ సైనికుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఇక్కడ షరీఫ్ సైతం ఏదో మాట్లాడుతూ? పాక్ సైన్యంతో నినాదాలు చేయించడం హాస్యాస్పదంగా మారింది. మొత్తంగా.. పైన చెప్పుకున్నట్లు పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుగా తయారైంది పాక్ ప్రధాని పరిస్థితి. భారత్ జోలికొస్తే ఊచకోతే.. ఇక బోర్డర్‌లో ఉన్న సామాన్యుడిని సైతం టచ్ చేయలేరంటూ ప్రపంచదేశాలకు తెలిసేలా మోదీ వ్యహరిస్తే.. సిల్లీగా ఆయనను కాపీ కొట్టి అట్టర్ ఫ్లాఫ్ అయ్యారు పాక్ ప్రధాని. మోదీ టూర్‌లో దేశభక్తి ఉట్టిపడితే.. షరీఫ్ పర్యటనలో మాత్రం ఏం లేకపోయినా హడావుడి చేసినట్లుగా కనిపించింది. టచ్ చేసి చూడు అనేలా మోదీ బ్యాక్‌గ్రౌండ్‌లో మిస్సైల్స్ ఉంటే.. పాక్ ప్రధాని ఆకులు చుట్టిన ఫిరంగి ముందు హల్‌చల్ చేయడం కామెడీగా తయారైంది. ఓవరాల్‌గా ప్రపంచదేశాల ముందు పాక్ మరోసారి నవ్వులపాలైంది.

# తమిళనాడు జీడీపీ అంత లేదు.. పాకిస్తాన్ జీడీపీ

న్యూఢిల్లీ, మే 16, ఇవన్నీ కూడా దాయాది దేశానికి అచ్చంగా సరిపోతాయి. ఎందుకంటే అక్కడ రోడ్లు లేవు. జనాలకు సురక్షితమైన నీరు అందదు. మూడు పూటల భోజనం దొరకదు. ఇవన్నీ జరగాలంటే ఏదో ఒక దేశం అప్పు ఇవ్వాలి. నమ్మి అక్కడ పెట్టుబడి పెట్టాలి. అవన్నీ జరగాలంటే ముందు అక్కడ ఉగ్రవాదం లేకుండా పోవాలి. అక్కడ ఉగ్రవాదం పోయే పరిస్థితి లేదు. ఉగ్రవాదులు ఆదేశాన్ని విడిచి వెళ్లే అవకాశం లేదు. పొరపాటున అక్కడ ప్రభుత్వం ఆర్మీకి వ్యతిరేకంగా ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఇక అంతే సంగతులు. ఆ దేశ అధ్యక్షుడు జైలుకు వెళ్తాడు. కర్మ బాగా లేకపోతే కాటికి వెళ్తాడు. ఇక ప్రధానమంత్రి .. మంత్రులు కూడా అదే సత్కారాన్ని పొందుతుంటారు. గతంలో జరిగిన పరిణామాలు ఉగ్రవాద దేశ ఆర్మీ ఎంత దారుణంగా ఉంటుందో నిరూపించాయి. ప్రస్తుత పరిణామాలు కూడా దానినే నిరూపిస్తున్నాయి. అయినప్పటికీ ఆ దేశం మారదు. మారే అవకాశం లేదు. ఒకవేళ మారినప్పటికీ అక్కడి ఉగ్రవాదులు మత చాందసవాదంతో ఆ దేశాన్ని ప్రపంచ పటంలోనే లేకుండా చేస్తారు. ప్రత్యర్థి దేశంతో యుద్ధం చేయాలంటే సత్తా ఉండాలి. అన్నింటికీ మించి ఆర్థికంగా బలం ఉండాలి. ఆయుధ సామాగ్రి దండిగా ఉండాలి. ఇవన్నీ జరగాలంటే ఆదేశంలో పరిపాలన సక్రమంగా సాగుతూ ఉండాలి. పాకిస్తాన్ ఆ విషయాన్ని ఎప్పుడో మర్చిపోయింది. ఉగ్రవాదానికి భూతల స్వర్గం లాగా మారిపోయింది.. ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తూ నరకం చూపిస్తోంది. పోనీ వాటిని సక్రమంగా ఖర్చు చేస్తోందా? అంటే లేదు. అక్కడ వసూలు చేసిన పన్నులు మొత్తం ఆర్మీ చేతిలోకి వెళ్తాయి. అవి కాస్త ఉగ్రవాదులకు చేరిపోతాయి. అంతిమంగా పన్నులు చెల్లించిన ప్రజలు మొత్తం సౌకర్యాలు లేక.. నరకం చూస్తారు. వాస్తవానికి పాకిస్తాన్ ఆదాయం ఇటీవల కాలంలో మరింత దారుణంగా పడిపోయింది. ఆ దేశ జీడిపి 397.5 బిలియన్ డాలర్లు మాత్రమే. ఇది మనదేశంలో తమిళనాడు రాష్ట్రానికంటే తక్కువ.. తమిళనాడు రాష్ట్రం జీడిపి 419.5 బిలియన్ డాలర్లు. మనదేశంలో ఒక రాష్ట్రం స్థాయిలో కూడా జీడిపి నమోదు చేయాలని పాకిస్తాన్.. మనకు యుద్ధం చేస్తానంటూ మేకపోతు గాంభీర్యం పలుకుతోంది. చైనా ఇచ్చే చిల్లర పైసల కోసం.. ఇతర దేశాలు ఇచ్చే అప్పు కోసం ఎదురుచూస్తూ కాలం గడుపుతోంది..పోనీ తెచ్చిన అప్పును సక్రమ మార్గంలో ఖర్చు చేస్తోందా అంటే.. అది కూడా లేదు. మొత్తంగా చూస్తే ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాద దేశంగా పేరు.. పర్యాటకులు రావడానికి ఇష్టపడని తీరు..చివరికి సొంత దేశ పార్లమెంట్ సభ్యులే ఛీ కొడుతున్న విధానం.. ఉగ్రవాద దేశ అసలు ముఖచిత్రం.. ఇది మారుతుందా.. మారే అవకాశం ఉందా.. ఈ ప్రశ్నలకు మారదు.. మారే అవకాశం లేదు అనే సమాధానాలు మాత్రమే వస్తాయి.

# పాకిస్తాన్ కు తలనొప్పిగా మారిన బెలూచిస్తాన్

లాహోర్, మే 16, (న్యూస్ పల్స్) పాక్‌కు బలూచ్ ఆర్మీ మరింత తలనొప్పులు తెస్తోంది. పాకిస్తాన్ చేతుల్లో నుంచి బలూచిస్తాన్ జారిపోతోంది. వరుస దాడులతో పాక్ ఆర్మీ బెంబేలెత్తిపోతోంది. గత కొన్ని రోజులుగా బలూచిస్తాన్‌లో నాన్‌స్టాప్ వార్ జరుగుతోంది. పాక్ సైన్యాన్ని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తరుముతోంది. బలూచిస్తాన్‌లో పలు చోట్ల పాక్ ఆర్మీపై దాడులు చేస్తోంది. పాక్ పోలీస్ స్టేషన్లను స్వాధీనం చేసుకుని, హైవేలను నిర్బంధించింది. పాకిస్తాన్ పోలీసులను ఖైదు చేసింది. పాక్ ఆర్మీ ఇన్‌ఫార్మర్లను ఫైటర్లు అదుపులోకి తీసుకుంటున్నారు. పాక్ బలగాలపై ఎక్కడికక్కడ దాడులు చేస్తున్నారు. బాంబులతో పాక్ ఆర్మీ వాహనాలను పేల్చివేస్తున్నారు. కోటిన్నర జనాభా ఉన్న బెలూచిస్తాన్.. పాకిస్తాన్‌లోని అతిపెద్ద ప్రాంతం. బొగ్గు. బంగారం లాంటి ఖరీదైన ఖనిజ నిక్షేపాలతో పాటు సహజవాయు నిల్వలు అపారంగా ఉన్నా.. తమకు ప్రయోజనాలు దక్కడం లేదనేది స్థానికుల వాదన. పైగా.. పాకిస్తాన్ ప్రభుత్వం తమపై రాజకీయంగా కక్ష తీర్చుకుంటోందన్న ఆవేదన. వీళ్ల కడుపుమంట నుంచి పుట్టిందే బలూచ్ లిబరేషన్ ఆర్మీ.. బీఎల్‌ఏ. పాకిస్తాన్ నుంచి విడదీసి బలూచిస్తాన్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించాలన్న డిమాండ్‌తో పాతికేళ్ల కింద ఏర్పాటైన వేర్పాటువాద సంస్థ. పాకిస్తాన్-ఇరాన్ మధ్య విభజించిన ఇరానియన్ జాతి సమూహం. బలూచ్-నివాస ప్రావిన్సులు కేంద్ర ప్రభుత్వాలకు నిరంతరం ఇబ్బందులకు కారణమవుతున్నాయి. సాయుధ స్వాతంత్ర్య ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. పుట్టింది ఆఫ్ఘన్ నగరం కాందహార్‌లో.. నలుగురితో మొదలై ఇప్పుడు 600 మంది సాయుధులతో మిలిటెంట్ ఆర్గనైజేషన్‌గా ఎదిగింది. మొదట్లో ఆఫ్ఘన్ నుంచే ఎటాకింగ్ షురూచేసేది. తర్వాత పాకిస్తాన్ లోపలికి జొరబడి బెలూచ్ నడిగడ్డ మీద నుంచే సవాల్ విసురుతోంది. ఇప్పుడు పాకిస్తాన్ మిలిటరీకి సమఉజ్జీగా మారి.. ఆ దేశ పాలకుల కంట్లో నలుసుగా మారింది. పాకిస్తాన్ ఎదుర్కొంటున్న అంతర్గత సమస్యల్లో అత్యంత కీలకమైంది బెలూచ్ తిరుగుబాటు బెడద. "పాకిస్తాన్ ఒక వికృతమైన భావజాలమున్న న్యూక్లియర్ కంట్రీ.. ఐసిస్ లాంటి గ్లోబల్ టెర్రరిస్ట్ నెట్‌వర్క్‌కు పాలు పోసి పెంచుతోంది.. ఈ మొత్తం ప్రోగ్రామ్ ఐఎస్ఐ కనుసన్నల్లోనే డిజైనౌతోంది.. మేమైతే సైలెంట్‌గా చూస్తూ కూర్చునేవాళ్లం కాదు? 51 చోట్ల 71 సార్లు దాడులు చేశాం.. ఇప్పుడే సినిమా ఐపోలేదు.." అని పాకిస్తాన్ ఒరిజినల్ షేప్‌ను ప్రపంచానికి చాటి చెబుతోంది బెలూచ్ లిబరేషన్ ఆర్మీ.అది 1540 సంవత్సరం, భారతదేశపు మొట్టమొదటి మొఘల్ పాలకుడు బాబర్ కుమారుడు హుమాయున్, బీహార్‌కు చెందిన షేర్ షా సూరి చేతిలో ఓడిపోయాడు. హుమాయున్ భారతదేశం నుండి పారిపోయాడు. అతను పర్షియాలో అంటే ఇరాన్‌లో ఆశ్రయం పొందాడు. షేర్ షా సూరి 1545లో మరణించాడు. అవకాశాన్ని గ్రహించి, హుమాయున్ భారతదేశానికి తిరిగి రావాలని ప్రణాళిక వేయడం ప్రారంభించాడు. అప్పుడు బలూచిస్తాన్ గిరిజన నాయకులు ఈ ప్రణాళికలో అతనికి సహాయం చేశారు. బలూచ్‌ల మద్దతుతో, హుమాయున్ 1555లో ఢిల్లీపై తిరిగి నియంత్రణ సాధించాడు. 1659 సంవత్సరం. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఢిల్లీ పాలకుడు అయ్యాడు. అతని అధికారం పశ్చిమాన ఇరానియన్ సరిహద్దు వరకు విస్తరించింది. కానీ దక్షిణాన అతను నిరంతరం మరాఠాల నుండి సవాళ్లను ఎదుర్కోవలసి వచ్చింది. మరోవైపు బలూచి అధిపతులు మొఘల్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. బలూచి నాయకుడు మీర్ అహ్మద్ 1666లో ఔరంగజేబు నుండి బలూచిస్తాన్‌లోని రెండు ప్రాంతాలు ? కలాట్, క్వెట్టాను స్వాధీనం చేసుకున్నాడు. నేడు బలూచిస్తాన్ ఉన్న ప్రదేశం చరిత్ర దాదాపు 9 వేల సంవత్సరాల నాటిది. ఆ సమయంలో ఇక్కడ మెహర్‌గఢ్ ఉండేది. ఇది సింధు లోయ నాగరికతలో ఒక ప్రధాన నగరం. దాదాపు 3 వేల సంవత్సరాల క్రితం సింధు లోయ నాగరికత ముగిసినప్పుడు, ఇక్కడి ప్రజలు సింధ్, పంజాబ్ ప్రాంతాలలో స్థిరపడ్డారు. దీని తరువాత ఈ నగరం వేద నాగరికత ప్రభావానికి లోనైంది. ఇక్కడ హిందువుల ప్రధాన శక్తి పీఠాలలో ఒకటి ? హింగ్లాజ్ మాతా ఆలయం, దీనిని పాకిస్తాన్‌లో నాని కా హజ్ అని కూడా పిలుస్తారు. కాలక్రమేణా ఈ నగరం బౌద్ధమతానికి ప్రధాన కేంద్రంగా కూడా మారింది. ఏడవ శతాబ్దంలో అరబ్ ఆక్రమణదారులు ఈ ప్రాంతంపై దాడి చేసినప్పుడు, ఇక్కడ ఇస్లాం ప్రభావం పెరిగింది. బలూచిస్తాన్ పాకిస్తాన్‌లో అతిపెద్ద రాష్ట్రం, దాని భూభాగంలో 44 శాతం ఆక్రమించింది. జర్మనీ పరిమాణంలో ఉన్నప్పటికీ, దాని జనాభా కేవలం 15 మిలియన్లు, ఇది జర్మనీ కంటే 70 మిలియన్లు తక్కువ. బలూచిస్తాన్ చమురు, బంగారం, రాగి మరియు ఇతర గనులతో సమృద్ధిగా ఉంది. ఈ వనరులను ఉపయోగించడం ద్వారా పాకిస్తాన్ తన అవసరాలను తీర్చుకుంటుంది. అయినప్పటికీ, ఈ ప్రాంతం అత్యంత వెనుకబడింది. బలూచిస్తాన్‌లో పాకిస్తాన్‌పై ద్వేషం పెరగడానికి ఇదే కారణం. పాకిస్తాన్ ఆక్రమణ తర్వాత బలూచిస్తాన్‌లో ఐదు ప్రధాన తిరుగుబాట్లు జరిగాయి. ఇటీవలి తిరుగుబాటు 2005లో ప్రారంభమై నేటికీ కొనసాగుతోంది.

# అకాల వర్షాలతో రైతులు ఆగమాగం

సంగారెడ్డి,వేసవిలో అకాల వర్షాలు అన్నదాతను ఆగం చేస్తున్నాయి. ధాన్యం కొనుగోళ్లు ఇంకా పూర్తి కాక పోవడంతో రైతుల బాధలు వర్ణనాతీతంగా మారాయి. సంగారెడ్డి జిల్లా అందోల్ లో ఎడ తెరిపి లేకుండా కురిసిన భారీ వర్షా నికి ఐకెపి సెంటర్,లలో ఆరబెట్టిన వరి ధాన్యం వరద నీటిలో కొట్టుకు పోయింది. ఐకెపి అధికారుల నిర్ల క్ష్యం సకాలంలో వడ్లు తూకం వేసి కొనుగోలు చేస్తే రైతులకు టార్పరిన్ కవర్లు అందజేసి ఉంటే ధాన్యం తడిసేది కాదని రైతులు ఆందోళన చెందుతున్నారు. జోగిపేట వ్యవసా య మార్కెట్ యార్డులో రైతులు ఆరబెట్టిన వడ్లు పూర్తిగా వర్షానికి తడిసి కాలువల్లో వడ్లు కొట్టుకుపో యాయి. చింతకుంట రోళ్ళపాడ్ డాకూర్ ఇలా పలు గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాల్లో వర్షానికి వరి ధన్యం పూర్తిగా తడిసిపోయింది. ప్ర భుత్వం తడిసిన ధాన్యాన్ని కొను గోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# వైఎస్ రెడ్డి ఎవరో తెలుసా

విజయవాడ, మే 16, ముంబైలో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్ గా పని చేస్తున్న వైఎస్ రెడ్డి అనే వ్యక్తిని ఈడీ అరెస్టు చేసింది. ముంబై, హైదరాబాద్ తో పాటు 12 చోట్ల సోదాలు నిర్వహించిన ఈ డి నగదు, నగలు స్వాధీనం చేసుకుంది. మొత్తం 9 కోట్లు ఐదు వందల నోట్లు దొరికాయి. 8 కోట్ల రూపాయల విలువచేసే బంగారు ఆభరణాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇతర ఆభరణాలతో కలిపి మొత్తం 23 కోట్ల రూపాయల విలువచేసే నగలు నగదు స్వాధీనం చేసుకున్నారు. ముంబైలో 41 భవనాలకు అక్రమ అనుమతులు ఇచ్చారని ఆరోపణలపై ఈడి కేసు నమోదు చేసింది. బిల్డర్స్ తో కుమ్మక్కై అనధికారికంగా అనుమతులు ఇచ్చినట్లు గుర్తించారు. అనధికార భవన అనుమతుల ద్వారా మనీ లాండరింగ్‌కు సంబంధించిన కార్యకలాపాలు జరిగినట్లు ఈడీ తేల్చిది. ఈ కేసు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (ఖఓఒం), 2002 కింద నమోదు చేశారు. ఈడీ హైదరాబాద్ మరియు ముంబైలోని వై.ఎస్. రెడ్డి నివాసాలు, కార్యాలయాలలో సోదాలు నిర్వహించి, అక్రమ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను సేకరించింది. ఈడీ అధికారులు గణనీయమైన మొత్తంలో నగదు, బంగారం, మరియు వజ్రాలను స్వాధీనం చేశారు. ఈ కేసులో ఇతర వ్యక్తులు లేదా సంస్థల ప్రమేయం ఉందా అనే కోణంలో కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటన గురించి సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. వాసాయి-విరార్ ప్రాంతంలో దశాబ్ద కాలంగా అవినీతికి పాల్పడుతున్నారు. మురుగునీటి శుద్ధి, డంపింగ్ కోసం ఉద్దేశించిన భూమిపై అక్రమంగా నలభై ఒక్క భవనాలు నిర్మించారు. ఎప్పుడూ అమ్మకూడని లేదా నిర్మించకూడని భూమిగా దాన్ని నిర్ధారించరా?. అయితే సంవత్సరాలుగా, బిల్డర్లు నకిలీ అనుమతులను ఉపయోగించి ఈ ఫ్లాట్‌లను కొనుగోలుదారులకు విక్రయించారు. వాసాయి-విరార్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోలేదు. ఈ వైఎస్ రెడ్డి కీలకంగా ఉన్నారు. ఈ నిర్మాణాలను కూల్చివేయాలని బాంబే హైకోర్టు కూల్చివేతకు ఆదేశించింది. సుప్రీంకోర్టు దానిని సమర్థించింది.

# ఇప్పటి నుంచే పక్కా ప్లాన్..

విజయవాడ, మే 16, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు క్షేత్రస్థాయిలో పరిస్థితి అవగతమయినట్లుంది. కిందిస్థాయిలో క్యాడర్ కూడా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, జనంలోకి వెళ్లడానికి జంకుతున్నారన్న అభిప్రాయానికి వచ్చి ఆయన కీలక నిర్ణయం తీసుకున్నట్లు కనపడుతుంది. ఏడాది పాలన పూర్తయిన నాటి నుంచి ఇక జోరుగా హామీల అమలుకు కార్యాచరణను సిద్ధం చేయనున్నారు. ఈ మేరకు నిన్న జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో తన మనసులో మాట చెప్పకనే చెప్పారు. ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు. జమిలి ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వం వెళ్లినా ఈసారి కూడా పెద్ద సంఖ్యలో స్థానాలను కూటమి సాధించాలంటే ఇచ్చిన హామీలను అమలు చేయాలని చంద్రబాబు నిర్ణయించారు.ఈ ఏడాది జూన్ పన్నెండో తేదీ నాటికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టి ఏడాది పూర్తవుతుంది. ఆరోజున లక్షమందికిపైగా వితంతు, ఒంటరి మహిళలకు కొత్తగా పింఛన్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అలాగే సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి తేదీలతో త్వరలో క్యాలెండర్ ను విడుదల చేయనున్నారు. ఏడాది పొడవునా ఏ ఏ హామీలు ఏ తేదీన అమలు చేయనున్నామో స్పష్టంగా ప్రజల ముందు ఉంచి వారికి ఖచ్చితమైన సమాచారం అందచేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఉన్నారు. ఆరు నూరైనా ఆరోజు ఆ హామీని అమలు చేసేలా అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేయనున్నారు. అందుకు అవసరమైన నిధులను కూడా రెడీ చేసుకునేందుకు అధికారులకు కొంత సమయం ఇవ్వాలని నిర్ణయించారు.మరో రెండు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. అయితే ఏ నెల నుంచి అమలు చేస్తారరన్నదానిపై ఇంకా స్పష్టత లేకున్నా త్వరలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని జిల్లా స్థాయిలో ప్రవేశపెట్టాలని రెడీ అయిపోయినట్లే కనిపిస్తుంది. దీపం పథకం ఇచ్చే మూడు సిలిండర్లకు సంబంధించి ముందుగానే నగదును లబ్దిదారుల ఖాతాలోనే విడుదల చేయాలని నిర్ణయించారు. సిలిండర్ బుక్ చేసుకున్నారా? లేదా? అన్నది సంబంధం లేకుండా ముందుగానే డబ్బులు వారి ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించారు. చాలా మందికి డబ్బులు పడటం లేదన్న ఫిర్యాదులు వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల మహిళల ఓటు బ్యాంకు చెక్కు చెదరకుండా ఉండేలా ఇటు ఉచిత బస్సు పథకం, అటు దీపం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించారు.మొత్తం మీద చంద్రబాబు నాయుడు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ శ్రేణులను సిద్ధం చేయడంతో పాటు ఓటు బ్యాంకు కూడా పటిష్టపర్చేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. పాక్ - భారత్ ఉద్రిక్తతల నేపథ్యంలో జరిగిన ఆపరేషన్ సిందూర్ సక్సెస్ కావడంతో మోదీ ప్రభుత్వం ఎప్పుడైనా ఎన్నికలకు వెళ్లే అవకాశముందని కూడా చంద్రబాబు అనుమానిస్తున్నారు. జమిలి ఎన్నికలు 2027 లేదా 2028 లో వచ్చినా ప్రజల్లో అసంతృప్తి లేకుండా అన్ని రకాలుగా గ్రౌండ్ ను చంద్రబాబు ప్రిపేర్ చేస్తున్నారు. ఈ సారి కూటమితోనే ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. అందుకు తగినట్లుగా ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటునట్లే కనపడుతుంది. ఇలా చంద్రబాబు జగన్ పాదయాత్ర చేసినా తన పథకాలతో జనాన్ని తన వైపునకు తిప్పుకునేందుకు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు నిర్ణయించి ఈ మేరకు ముందుకు వెళుతున్నారు.

# కేంద్ర సంస్థల పనులు ఎప్పుడు...

## 41 సంస్థలు....300 ఎకరాలు

గుంటూరు, మే 16, రాజధాని అమరావతిలో కేంద్ర ప్రభుత్వ సంస్థల కార్యాలయాల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాలేదు. అమరావతి రాజధాని ప్రాంతంలో నలభై ఒక్క సంస్థలకు 300 ఎకరాలు పైగా కేటాయించినా పనులు ముందుకు సాగలేదు. గత ప్రభుత్వం అమరావతి రాజధాని పనులను పక్కన పెట్టడంతో కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు ముందుకు రాలేదు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది గడుస్తున్నా, ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి రాజధాని పనులకు శంకుస్థాపనచేసినప్పటికీ ఇప్పటి వరకూ కేంద్ర ప్రభుత్వ సంస్థలు వాటి నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై మరోసారి లేఖ రాయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. నేరుగా ఆ యా సంస్థలకు లేఖ రాయాలని భావిస్తుంది.ప్రధాని నరేంద్ర మోదీకి కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని భావిస్తుంది. సత్వరమే కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్మాణం పనులు ప్రారంభించకపోతే తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి వెళ్లే అవకాశముందని కూడా రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని నిర్ణయించినట్లు తెలిసింది. అయితే కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఇక్కడ నిర్మాణాలు ప్రారంభించాలంటే వాటికి పరిపాలన సంబంధమైన అనుమతులు ఇవ్వాలి. నిధులు కూడా కేటాయించాలి. అందుకే జాప్యం జరుగుతుందని కూడా కొందరు సమాచారం అందిస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీలోని కూటమి పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులతో పాటు కేంద్ర మంత్రులు కూడా ఆయాకేంద్ర ప్రభుత్వ సంస్థలకు వెళ్లి పనుల పురోగతిని గురించి ప్రశ్నిస్తున్నారని తెలిసింది.రాజధాని అమరావతిలోని తుళ్లూరు, రాయపూడి తదితర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలకు ప్రభుత్వం స్థలాలను కేటాయించింది.కొన్ని స్థ నిర్మాణాలు నిలిచిపోయినవి కూడా ఉన్నాయి. రాయపూడి పరిధిలోని జువలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థకు కేటాయించిన రెండు ఎకరాలు స్థలం, ప్రహరీ గోడల వరకే పరిమితమైంది. ఇందిరా గాంధీ ఓపెన్ యూనివర్సిటీ రీజనల్ కార్యాలయం భవన నిర్మాణ పనులు కూడా అరకొరగా సాగుతున్నాయి. రాజధాని ప్రాంతంలో మొత్తం 114 ప్రయివేటు, ప్రభుత్వ సంస్థలకు ప్రభుత్వం 1,277 ఎకరాలను కేటాయించింది. అందులో 41 కేంద్ర ప్రభుత్వ సంస్థలు, శాఖలు, కార్యాలయాలకు 300 ఎకరాలు కేటాయించింది.

# మన మిత్రలో మరిన్ని సేవలు

విజయవాడ, మే 16, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి దూసుకుపోతుందని మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఐదు లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మరిన్ని పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. భారీ పారిశ్రామిక సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారని తెలిపారు. వాళ్లకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం సిద్ధంగా ఉందని అధికారులు ఆ దిశగానే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ఈ మన మిత్ర యాప్ ద్వారా 317 సేవలు అందుతున్నాయి. దీన్ని మే చివరి నాటికి 400కు పెంచాలని అధికారులకు నారా లోకేష్ సూచించారు. ప్రస్తుతానికి ఈ యాప్‌లో రెవెన్యూ శాఖ పరంగా భూరికార్డులు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం, జన్మ ధ్రువీకరణ పత్రం, పంట నష్టం అంచనా వివరాలు, భూ మార్పిడికి సంబంధించిన వివరాలు, ఐ పట్టా పాస్‌బుక్‌ల వివరాలు లభిస్తున్నాయిగ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల వివరాలు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కోసం దరఖాస్తు, నీటి సరఫరాల, పారిశుధ్యానికి సంబంధించిన ఫిర్యాదులు, గ్రామస్థాయిలో వివిధ పన్నుల చెల్లింపు, భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తుల, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, పారిశుధ్య నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదుల సేవలు లభిస్తాయి. పట్టణ ప్రాంతాల్లో ఆస్తిపన్ను చెల్లింపు, నీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు, వ్యాపార లైసెన్స్ కోసం దరఖాస్తు, పారిశుధ్య నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదుల సేవలు లభిస్తాయి. విద్యాసంస్థల గురించి సమాచారం, ఉద్యోగాల నోటిఫికేషన్ల సమాచారం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల వివరాలు, ఉన్నత విద్యకు సంబంధించిన సమాచారం, ప్రభుత్వ పాఠశాలలలు, కళాశాలల వివరాలు ఈ మన మిత్ర వాట్సాప్ యాప్‌లో లభిస్తాయి. ప్రభుత్వ ఆసుపత్రుల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వివరాలు, వైద్య శిబిరాల సమాచారం, టీకాల కార్యక్రమాల వివరాలు, ఆరోగ్య పథకాల గురించి సమాచారం, రక్త నిధి కేంద్రాల వివరాలు లభిస్తాయి. ఆర్టీసీ బస్సుల సమయం, టికెట్ బుకింగ్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన సమాచారం, వాహన పన్ను చెల్లింపుల వివరాలు లభిస్తాయి. వీటితోపాటు పోలీస్ శాఖ ఫిర్యాదులు, విపత్తు నిర్వహణకు సంబంధించిన సమాచారం, సామాజిక సంక్షేమ పథకాల గురించి సమాచారం, వ్యవసాయ శాఖకు సంబంధించిన మసాచారం, విద్యుత్ శాఖకు సంబంధించిన ఫిర్యాదులు, చెల్లింపుల వివరాలు ఈ వాట్సాప్ యాప్‌లో లభిస్తాయి.

# జీరో గోల్డ్ బిజినెస్ తో నయా దందా

విజయవాడ, మే 16, జిఎస్టీ పన్నులు లేవు, తరుగు ఉండదు.. కారుచౌకగా ఆభరణాలు అని ప్రచారం చేస్తే ఎవరైనా ఎగబడకుండా ఉంటారా? సరిగ్గా ఈ బలహీనత మీదే విజయవాడలో జీరో బిజినెస్ గోల్డ్ దందా నడుస్తోంది. తక్కువ ధరకు బంగారం వస్తుందనే ఆశపడితే అసలు బంగారానికే ఎసరు పెడుతున్నారు. బెజవాడలో బంగారం కొనే ముందు ఒకటి పదిసార్లు ఆలోచించి కొనాల్సిన పరిస్థితులు ఉన్నాయి. జిఎస్టీ లేకుండా తరుగు తక్కువకు బంగారం తక్కువ ధరకు లభిస్తుందని కక్కుర్తి పడితే నిలువునా ముంచేస్తారు. విజయవాడ కేంద్రంగా జరుగుతున్న ఈ మోసాలపై ప్రభుత్వ యంత్రాంగాలు కూడా దృష్టి పెట్టడం లేదు.బంగారం అమ్మకాల్లో వ్యాపారులు రకరకాల లెక్కలు చెప్పి ఆభరణాలకు ధరలు నిర్ణయిస్తుంటాయి. వీటి హేతుబద్ధత గురించి సరైన నిర్వచనాలు మాత్రం ఉండవు.బడా షోరూమ్‌లలో ఆభరణాలను కొనుగోలు చేస్తే తరుగు, మజూరీ, జిఎస్టీ పేరుతో కొంత అదనంగా చెల్లించాల్సి వస్తోంది. ఈ క్రమంలో విజయవాడ హోల్ సేల్ మార్కెట్‌లలో కొత్త దందా నడుస్తోంది.బంగారు ఆభరణాల విక్రయాల్లో విజయవాడ గవర్నర్‌పేట మార్కెట్‌కు తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు ఉంది. జైహింద్ మార్కెట్‌లో ఉండే బంగారు దుకాణాల్లో గుట్టలుగుట్టలుగా ఆభరణాలను విక్రయిస్తుంటారు.షోరూమ్‌లలో ఉండే డిజైన్ల కంటే వందల సంఖ్యలో ఎక్కువగా ఆభరణాలు ఇక్కడ లభిస్తాయి. దీంతో పెళ్లిళ్లు, శుభకార్యాలతో పాటు ఆభరణాలపై పెట్టుబడి పెట్టే వారు హోల్‌సేల్ బంగారు ఆభరణాల దుకాణాల్లో నగలను కొనుగోలు చేస్తుంటారు. ఈ దుకాణాల్లో నిత్యం కోట్లలో టర్నోవర్ జరుగుతుంది.విజయవాడలో బంగారం కొనేటపుడు కాస్త ముందు వెనుక ఆలోచించి కోవాలి. కార్పొరేట్ షోరూమ్‌ల మాదిరి తాము పన్నులు వసూలు చేయమని స్థానిక వ్యాపారులు ప్రచారం చేసుకోవడంతో ఈ దుకాణాల్లో కొనుగోళ్లు భారీగా జరుగుతుంటాయి.విజయవాడకు చెందిన ఓ మహిళ ఇటీవల జైహింద్ కాంప్లెక్స్ హోల్‌సేల్ ఆభరణాల దుకాణంలో సుమారు రూ.5లక్షల ఖరీదు చేసే ఆభరణాన్ని కొనుగోలు చేశారు. కొద్ది రోజుల తర్వాత ఆ ఆభరణంపై రుణం తీసుకునేందుకు బ్యాంకును సంప్రదించడంతో దాని విలువ మూడు లక్షలకు మించదని తేల్చడంతో షాక్‌కు గురయ్యారు. దీంతో దుకాణదారుడిని ప్రశ్నిస్తే కొనుగోలు చేసిన ఆభరణంలో రాళ్ల బరువు మినహాయిస్తే బంగారం బరువు అంతే ఉంటుందని నింపాదిగా చెప్పారు.52 గ్రాముల బరువు ఉన్న ఆభరణానికి రూ.4.94లక్షల ధరగా నిర్ణయించి, బేరసారాల తర్వాత



మహిళకు రూ.4.70 లక్షలకు విక్రయించారు. ఆభరణాన్ని విక్రయించే సమయంలో 52.5 గ్రాముల బరువుకు రూ.9వేల చొప్పున ధర వసూలు చేశారు. బ్యాంకులో ఆభరణం విలువను లెక్కించే సమయంలో ఆభరణంలో దాదాపు 13 గ్రాములు రాళ్ల బరువు ఉన్నట్టు అప్రైజర్ తేల్చాడు. బంగారు ఆభరణంలో ఉన్న 9 పెద్ద పూసలు ఒక్కోటి 0.750 మిల్లీ గ్రాములు, మిగిలిన రాళ్లు కలిపి 12 నుంచి 13 గ్రాముల బరువు ఉంటాయని ఆభరణం అసలు బరువు 38 గ్రాముల్లోపు ఉంటుందని లెక్కించాడు.ఈ వ్యవహారంలో 13 గ్రాముల రాళ్ల బరువుకు కూడా రూ.9వేల చొప్పున బంగారం ధరను వసూలు చేసిన దుకాణదారుడు వారికి జిఎస్టీ రూపంలో లబ్ది కలిగించినట్టు నమ్మించాడు. తాను తరుగు రెండు శాతం లోపు మాత్రమే తీసుకున్నామని చెప్పాడు. కొనుగోలు చేసిన ఆభరణం అసలు బరువు లెక్క మాత్రం చెప్పలేదు. బ్యాంకు లెక్కలో 38గ్రాములు మాత్రమే బరువు తేలడంతో హోల్‌సేల్ లెక్క తేల్చాలని బాధితులు దుకాణం యజమానిని ప్రశ్నించారుబంగారు ఆభరణాల తయారీలో తరుగు 18శాతం వరకు ఉంటుందని, మేకింగ్ ఛార్జీలు, డిజైనింగ్ ఛార్జీలు, జిఎస్టీతో పాటు రాళ్ల బరువు క్యారెట్‌లలో లెక్కించినా తాము హోల్‌సేల్‌గా విక్రయించిన ధర కంటే ఎక్కువే అవుతుందని నమ్మించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆభరణాల్లో రాళ్ల బరువును విడిగా లెక్కిస్తారని సాధారణ రంగురాళ్లకు బంగారంతో సమానంగా ధర వసూలు చేయరని ప్రముఖ దుకాణాలు స్పష్టత ఇచ్చాయి. ఈ క్రమంలో అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు నిరాకరించడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు.రాళ్ల బరువుతో కలిపి ఆభరణం విలువను లెక్కించడం, హోల్‌సేల్ పేరుతో ఆభరణంలో బంగారం బరువును లెక్కలో చూపకుండా రాళ్ల బరువుతో కలిపి మొత్తం బరువును లెక్కించడంపై పోలీసులు దుకాణదారుడిని ప్రశ్నించడంతో దుకాణదారుడు వివాదాన్ని ముగిస్తామని దారికొచ్చారు. కొనుగోలు చేసిన సొమ్మును వాపసు చేస్తామని చెప్పడంతో వివాదం ముగిసింది.బంగారు ఆభరణాల కొనుగోలులో ధరల విషయంలో నాలుగైదు చోట్ల విచారించడంతో పాటు ధరను లెక్కించే సమయంలో ఆభరణాల్లో రాళ్ల బరువును విడిగా తెలుసుకోక పోతే నిండా మునుగుతారు. నిత్యం కోట్లాది రుపాయలు లావాదేవీలు జరిగే చోట జిఎస్టీలు, బిల్లులు లేకుండా ఆభరణాల విక్రయాలు యథేచ్ఛగా జరగడం సందేహాలకు తావిస్తోంది.లీగల్ మెట్రాలజీ, కమర్షియల్ టాక్సెస్ వంటి ప్రభుత్వ శాఖలకు తెలిసే నగరంలో ఈ జీరో బిజినెస్ గోల్డ్ దందా సాగుతుందనే అనుమానాలు ఉన్నాయి. ఎప్పుడైనా బాధితులు మోసాలను గుర్తించినపుడు వారి డబ్బు వెనక్కి ఇచ్చేసి గుట్టుగా సెటిల్ చేసుకుంటున్నారు.సాధారణ రంగు రాళ్లకు బంగారంతో సమానంగా ధర వసూలు చేయడం, అదే ఆభరణం బరువుగా నిర్ధారిస్తూ వాటికి సర్టిఫికెట్లను సైతం జారీ చేస్తుండటంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# మాటల్లో సరే... చేతలేవి...

నెల్లూరు, మే 16,వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఈసారైనా నాయకులకు గుర్తింపు, గౌరవం ఇస్తారా? అదే ఇప్పుడు పార్టీలో చర్చ జరుగుతుంది. గత ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు జగన్ నాయకులకు ప్రజల్లో గౌరవం లేకుండా చేసిపారేశారు. వాలంటీర్లను తెచ్చి పెట్టి ఎమ్మెల్యేలను ఉత్సవ విగ్రహాలుగా నిలబెట్టారు. ఏ పని కావాలన్నా వాలంటీర్లే ఉండటంతో ఎమ్మెల్యేలతో పని లేకుండా పోయింది. తానే తాడేపల్లి ప్యాలెస్ నుంచి బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తుండటంతో ప్రజలకు, నేతలకు మధ్య కనెక్షన్ కట్ అయింది. జగన్ తనను చూసి జనం ఓటేయాలన్న అత్యాశతో ఎమ్మెల్యేలను గత ఐదేళ్ల పాటు నొక్కి పెట్టారు. అదే ఆయన ఓటమికి కారణమయింది.మొన్నటి ఎన్నికల్లో జనం వద్దకు వెళ్లి తమకు ఓట్లు వేయాలని అడిగేందుకు కూడా ఎమ్మెల్యేలకు అవకాశం లేకుండా పోయింది. జగన్ ను చూసి ఓటేయాలని అనుకున్నప్పటికీ అంతకు మించి చంద్రబాబు ఎన్నికల హామీలు ఇవ్వడంతో జనం అటువైపు చూశారు. అయినా నలభై శాతం ఓటు బ్యాంకు వైసీపీకి వచ్చింది. ఇదే సమయంలో వైసీపీ ఎమ్మెల్యేలు తమ సొంత బలంతో ఒక్క చోట కూడా గెలవలేకపోయారు. ఎమ్మెల్యేల ప్రమేయం ఉండి ఉన్నా, కార్యకర్తలతో సంబంధాలు న్నా ఇంత పార్టీకి డ్యామేజీ జరిగి ఉండేది కాదన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. జగన్ ఓటమి పాలయిన తర్వాత కూడా తన పద్ధతిని మార్చుకోలేకపోతున్నారంటున్నారు.అధికారంలో లేకపోయినా వైసీపీ స్థానిక నాయకత్వానికి ఫ్రీ హ్యాండ్ ఇవ్వడంతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థులను ముందుగానే ఎంపిక చేసి జనంలోకి పంపితే బాగుంటుందన్న సూచనలు వెలువడుతున్నాయి.

# చరిత్ర సృష్టించే విధంగా తెలుగు పండుగ

కడప, మే 16, చరిత్రలో నిలిచిపోయేలా కడప మహానాడు నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలకు సూచించారు. తొలిసారి కడపలో నిర్వహిస్తున్న మహానాడుతో రాయల సీమలో నూతన ఎత్సాహం వస్తుందన్నారు.సీమకు సాగు నీళ్లిచ్చి, ఫ్యాక్షన్ ను అంతం చేశామని, పెట్టుబడులు, భారీ పరిశ్రమలు, హార్టికల్చర్ సాగుతో సీమ రూపు మారిందని వివరించారు.మే 27, 28, 29వ తేదీల్లో జరుగుతున్న మహానాడు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జరుగుతున్న తొలి మహానాడు అని చంద్రబాబు వివరించారు. గతంలో రాయలసీమలో తిరుపతి వంటి చోట్ల మహానాడు నిర్వహించినా....కడపలో తొలిసారి నిర్వహిస్తున్నామని చెప్పారు.అనేక సవాళు ,, సంక్షోభాలను ఎదుర్కొని 2024లో అధికారంలోకి వచ్చామని, ఏడాది కాలంలో అనుకున్న దానికంటే మెరుగైన పాలన అందించామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమయంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పార్టీ వ్యవహారాలు, ప్రభుత్వ నిర్ణయాలు, పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై సమగ్ర చర్చ జరగాలన్నారు.రాయలసీమ ప్రజల గుండెల్లో పార్టీ బలంగా ఉందని...దీనికి కారణం తెలుగుదేశం ఆవిర్భావం తరువాత ఆ ప్రాంతంలో వచ్చిన మార్పులే అని అన్నారు. రాయలసీయను పీడిస్తున్న ఫ్యాక్షన్ భూతాన్ని సమూలంగా అంతం చేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీదని...ఫ్యాక్షన్ పై అత్యంత కఠినంగా వ్యవహరించాం కాబట్టే నేడు సీమ నుంచి ఫ్యాక్షన్ ను పూర్తిగా తరిమేశాం అని సిఎం అన్నారు.టీడీపీ చేపట్టిన చారిత్రాత్మక చర్యలు ప్రజల గుండెల్లో ఉన్నాయని గుర్తు చేశారు. సీమకు సాగునీరు ఇవ్వడం ద్వారా అక్కడి స్థితిగతులు మార్చాలని మొదట ఎన్టీఆర్ సంకల్పం చేశారన్నారు. హంద్రీనీవా, గాలేరు - నగరి, తెలుగుగంగ, ముచ్చుమర్రి లిఫ్ట్ వంటి ప్రాజెక్టులు టీడీపీ హయాంలో చేపట్టినవే అని సిఎం గుర్తు చేశారు.ఎడారిగా మారుతున్న అనంతపురం జిల్లాకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి తాగు, సాగు నీరిచ్చిన ఘనత టీడీపీదని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సీమలో కరువుకు సమాధానం చెప్పామని....నేడు డ్రిప్ లేని ప్రాంతాన్ని రాయల సీమలో మనం చూడగలమా అని అన్నారు.2014 తర్వాత టీడీపీ పాలనలో రూ.12 వేల కోట్లకు పైగా నిధులను రాయలసీమలోనే సాగునీటి ప్రాజెక్టులపై ఖర్చు పెట్టి గొప్ప ఫలితాలు సాధించామని అన్నారు. ఒకవైపు కరువు సీమను సస్యశ్యామలం చేస్తూ మరోవైపు పారిశ్రామికీకరణకు పెద్దపీట వేస్తున్నామన్నారు.కడప జిల్లా కొప్పర్తిలో పారిశ్రామిక హబ్, నెల్లూరు జిల్లా రామాయపట్నంలో బీపీసీఎల్, కర్నూలులో ఓర్వకల్ హబ్, అనంతపురం జిల్లాలో కియా, విండ్ పవర్, సోలార్ ద్వారా సీమలో ప్రగతిని వేగవంతం చేశామన్నారు. తిరుమల, తిరుపతి అభివృద్ధి జరిగిందంటే టీడీపీ హయాంలోనే అన్న విషయం అందరికీ తెలుసని సిఎం అన్నారు. కడప, కర్నూలు ఎయిర్ పోర్టు నిర్మించింది కూడా తెలుగుదేశం ప్రభుత్వమే అని గుర్తుచేశారు.టీడీపీ క్యాడర్ మంచి ఉత్సాహంతో పనిచేస్తున్నారని, ఈ సభ ద్వారా రాయలసీమలో నూతన ఉత్సాహం వస్తుందని చంద్రబాబు అన్నారు. రాయలసీమలో హార్టికల్చర్, పరిశ్రమలు, డెయిరీలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. హార్టికల్చర్ ద్వారా వచ్చే మార్పులతో రాయల సీమ ప్రజలు కోనసీమ రైతులను అధిగమిస్తారని...ఈ ఫలితాలు రానున్న 4 ఏళ్లలో చూస్తామని అన్నారు. పార్టీ నేతలు ఈ అంశాలు అన్నీ ప్రజల్లో చర్చించాలని అన్నారు.మహానాడుకు హాజరయ్యే ప్రతినిధులకు, పార్టీ శ్రేణులకు వసతి, రవాణాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని చంద్రబాబు సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, నాలుగు దశాబ్దాల ప్రయాణంలో సాధించిన విజయాలు, నేడు ప్రభుత్వ విజయాలు మహానాడులో విస్తృతంగా చర్చించాలని సిఎం సూచించారు.మొదటి రోజు పార్టీ పరమైన అంశాలపై, రెండోరోజు ప్రభుత్వ పరంగా అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి చర్చించాలన్నారు. మూడో రోజు లక్షలాదిమందితో భారీ బహిరంగ సభ ఉంటుందని, ఎక్కడ ఎవరికీ ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారుకూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి అందరికీ అవగాహన కలిగించేలా తీర్మానాలు ఉండాలని చంద్రబాబు తెలిపారు. మినీ మహానాడును ఈ నెల 18, 19, 20వ తేదీల్లో అన్ని నియోజకవర్గాల్లో, 22, 23 వ తేదీల్లో పార్లమెంట్ల వారీగా నిర్వహించాలని చంద్రబాబు పార్టీ నేతలకు సూచించారు.

# మనసారా నవ్వండి.. బీపీని అదుపులో ఉంచుకోండి

## -నేడు ప్రపంచ రక్తపోటు దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రతి సంవత్సరం, రోగులలో హైపర్‌టెన్షన్ పరిస్థితి గురించి అవగాహన కల్పించడానికి మే 17న ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. హైపర్‌టెన్షన్ ఇప్పుడు సాధారణ సమస్యగా మారినప్పటికీ, రోగులలో ఈ వ్యాధి గురించి అవగాహన చాలా తక్కువగా ఉంది. హైపర్‌టెన్షన్ అనేది ధమనుల గోడలపై రక్తం యొక్క శక్తి చాలా ఎక్కువగా ఉండే పరిస్థితి. హైపర్‌టెన్షన్‌ను సాధారణంగా 140/90 స్థాయి కంటే ఎక్కువగా ఉన్న రక్తపోటు స్థాయిలుగా అర్థం చేసుకుంటారు మరియు స్థాయి 180/120 అయితే అది తీవ్రంగా పరిగణించబడుతుంది. సాధారణంగా, హైపర్‌టెన్షన్ లేదా అధిక రక్తపోటు ఎటువంటి లక్షణాలను కలిగి ఉండవు కానీ చాలా కాలం పాటు చికిత్స చేయకుండా వదిలేస్తే, ఇది వాస్తవానికి గుండె పరిస్థితులు మరియు స్ట్రోక్ వంటి వ్యాధులకు దారి తీస్తుంది. అధిక రక్తపోటు అనేది చాలా మంది సీనియర్ సిటిజన్లు ఎదుర్కొంటున్న ఒక సాధారణ సమస్య, అయినప్పటికీ, పెరుగుతున్న పని ఒత్తిడి మరియు నిశ్చల జీవనశైలితో, చాలా మంది యువకులు కూడా రక్తపోటుకు గురవుతారు. వరల్డ్ హైపర్‌టెన్షన్ లీగ్ ద్వారా 2005లో ప్రపంచ హైపర్‌టెన్షన్ డే ఉనికిలోకి వచ్చింది. వరల్డ్ హైపర్‌టెన్షన్ లీగ్ అనేది 85 జాతీయ హైపర్‌టెన్షన్ సొసైటీల గొడుగు సంస్థ. అప్పటి నుంచి మే 17ని ప్రపంచ రక్తపోటు దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రతి సంవత్సరం, ప్రపంచ హైపర్‌టెన్షన్ డేని విభిన్న థీమ్‌తో జరుపుకుంటారు మరియు కోవిడ్ మహమ్మారిలో రక్తపోటు గురించి రోగులకు అవగాహన కల్పించాల్సిన అవసరం మాత్రమే పెరిగింది. ఈ వార్షిక ఆచారం ద్వారా, వరల్డ్ హైపర్‌టెన్షన్ లీగ్ తీవ్రమైన పరిణామాలను నివారించడానికి రక్తపోటు యొక్క ముందస్తు నిర్ధారణ యొక్క ప్రాముఖ్యతపై వెలుగునిస్తుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు స్థాయిలు మెయింటైన్ అవుతాయని నిపుణులు సూచిస్తున్నారు. వ్యాయామంతో పాటు, ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారం వ్యాధులను దూరంగా ఉంచడంలో ప్రజలు తమ హైపర్‌టెన్షన్ మందులను సాధారణ స్థాయికి చేరుకున్న తర్వాత వారి స్వంతంగా ఆపకూడదని గమనించడం అత్యవసరం. ఇది రోగుల పరిస్థితిని మరింత దిగజార్చుతుంది మరియు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.




## అమల్లోకి రానున్న ఇందిరా జలసిరి పథకం

మహబూబ్ నగర్ మే 16, రైతు భరోసాపై ఇటీవల శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం తాజాగా పోడు రైతులకు తీపి కబురు చెప్పింది. తెలంగాణ వ్యాప్తంగా పోడు పట్టాలు పొందిన 2.10 లక్షల మంది రైతులకు 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తద్వారా 6 లక్షల ఎకరాల మేర పోడు రైతులకు ప్రయోజనం చేకూరనుంది. అందించనున్నారు. ఈ నెల 18న అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మాచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఇందిర సౌర గిరి జల వికాసం పథకం కోసం వచ్చే ఐదేళ్లలో (ఈ ఆర్థిక ఏడాది నుంచి 2029-30 వరకు) దాదాపు రూ.12,600 కోట్లను ఖర్చు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత సంవత్సరంలో సర్కార్ రూ.600 కోట్ల ను ఖర్చు చేయనుండగా, వచ్చే ఏడాది నుంచి నాలుగేళ్ల పాటు రూ.3వేల కోట్ల చొప్పున పోడు పట్టాలు పొందిన రైతుల కోసం ఖర్చు చేయనున్నారు. ఇందిర సౌర గిరి జల వికాసం అమలుకు ఎస్టీ ఎస్డీఎఫ్ నిధులను ప్రభుత్వం వినియోగించనుందని సమాచారం. రాష్ట్రంలోని పోడు పట్టాల రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఈ స్కీమ్ అమలు చేయాలని భావిస్తోంది. పోడు పట్టాలు పొందిన రైతులకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకం అమలుకు అనుమతులు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు సైతం జారీ చేసింది. ఈ స్కీమ్ ద్వారా పోడు పట్టాలు పొందిన రైతుల భూముల్లో బోర్లు వేయడం, వాటికి సోలార్ పంపు సెట్లు అందించడం లాంటి మరెన్నో మౌలిక సౌకర్యాలను ప్రభుత్వం కల్పించనుంది. పోడు రైతులకు ఎలాంటి ఖర్చులు లేకుండా, ప్రభుత్వమే ఆ ఖర్చులను భరించనుంది. గిరిజనులపై ఎలాంటి బారాన్ని మోపడం లేదని అధికారులు తెలిపారు. మండలాల వారీగా మే 25వ తేదీ వరకు అర్హులైన ఎస్టీ రైతులను గుర్తించాలి. జూన్ 10 వరకు క్షేత్రస్థాయిలో పరిశీలనతో పాటు భూగర్భ జలాల సర్వే, ఇతర అంచనాలు సిద్ధం చేయాలి. జిల్లాస్థాయిలో మే 30 నాటికి సర్వే, ఇతర పనులకు టెండర్లు సైతం ఖరారు చేయాలి. జూన్ 25 నాటికి ఎంపిక చేసిన ప్రాంతాల్లో పనులు అప్పగించాలి. జూన్ 26 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు పోడు భూముల అభివృద్ధి, బోరుబావుల ఏర్పాటు, సోలార్ పంపుసెట్ల ఏర్పాటు, కల్పించి.. ఉద్యాన పంటల పనులు చేసి, యూనిట్ల వినియోగపత్రాలను సమర్పించాలని ప్లాన్ చేశారు.

## నేడు ప్రపంచ టెలి కమ్యూనికేషన్, సమాచార సొసైటీ దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రపంచ టెలి కమ్యూనికేషన్, సమాచార సొసైటీ దినోత్సవం ప్రతి సంవత్సరం మే 17న నిర్వహించబడుతుంది. సాంకేతికత (టెక్నాలజీ) ద్వారా వచ్చే అవకాశాలపై అవగాహన పెంచడంకోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు. టెలి కమ్యూనికేషన్ దినోత్సం: మొదటిసారిగా మే 17, 1968లో ప్రపంచ టెలికమ్యూనికేషన్ దినోత్సవం జరుపుకున్నారు. మే 17న అంతర్జాతీయ టెలిగ్రాఫ్ యూనియన్ స్థాపించారు. అలాగే మొదటి అంతర్జాతీయ టెలిగ్రాఫ్ కన్వెన్షన్ పై 1865 మే 17న పారిస్‌లో సంతకం చేశారు. అందువల్ల మే 17ను ప్రపంచ టెలికమ్యూనికేషన్ దినోత్సవంగా ప్రకటించారు. సమాచార సొసైటీ దినోత్సవం: 2005లో ట్యూనిస్‌లోని ఇన్ఫర్మేషన్ సొసైటీపై ప్రపంచ శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రతి సంవత్సరం మే 17న ప్రపంచ సమాచార సొసైటీ దినోత్సవం జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య తీర్మానం ద్వారా ప్రకటించబడింది. 2006, నవంబరులో టర్కీలోని అంటాల్యాలో జరిగిన అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ ప్లీనిపోటెన్షియరీ కాన్ఫరెన్స్ లో ఈ రెండింటిని కలిపి ప్రతి సంవత్సరం మే 17న ప్రపంచ టెలి కమ్యూనికేషన్, సమాచార సొసైటీ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించబడింది.

# పెరుగుతున్న అసంతృప్తులు

హైదరాబాద్, మే 16, తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావొస్తోంది. ఆరు గ్యారంటీలు సహా పలు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం ఒక్కో పథకాన్ని అమలు చేసుకుంటూ వస్తోంది. గత బీఆర్ఎస్ చేసిన అప్పులు, వాటికి వడ్డీలు చెల్లిస్తూ మరోవైపు..అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ? కష్టాలతో నెట్టుకొస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇదిలా ఉంటే పార్టీలో, పాలనలో అధికార పార్టీ నేతల తీరు మరోరకంగా ఉంది. పవర్ లోకి వచ్చినా? పవర్ లేకుండా పోయిందని కొందరు? ఏళ్ళ తరబడి కంట్లో ఒత్తులేసుకుని ఎదురు చూస్తున్నా..పదవులు రావడంలేదని మరికొందరు? నిత్యం ఇలా అసంతృప్తితో రగిలిపోతున్నారట. ఇదే ఇప్పుడు సర్కార్ పార్టీకి పెద్ద తలనొప్పిగా మారిందట. అవును గెలిచిన ఎమ్మెల్యేల నుంచి పార్టీలో దశాబ్దాలుగా జెండా పట్టుకుని తిరుగుతున్న వారందరిలో ఇప్పుడు టన్నుల కొద్ది ఆగ్రహావేశాలు, అసంతృప్తి జ్వాలలు..ఆరని కోపాల్ తాపాల్ ఎగిసి పడుతున్నాయట. దీనికి అద్దం పట్టేలా మొన్నామధ్య..నల్గొండ జిల్లాకు చెందని అధికార పార్టీ ఎమ్మెల్యే..సెక్రటేరియేట్ గేట్ ముందు వ్యక్తం చేసిన ఆగ్రహం. ఎమ్మెల్యేగా గెలిచి..నియోజకవర్గ సమస్యల పరిష్కారం చేయలేక పోతున్నానంటూ ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారట. అంతేకాదు తమ సమస్యలు మంత్రులకు చెప్పినా..అధికారులకు చెప్పినా? ఫైల్ మాత్రం సెక్రటేరియట్ గేట్ కూడా దాటడం లేదని ఊగిపోయిన ఆ సదరు ఎమ్మెల్యే..ఏకంగా తన చేతిలో ఉన్న ఫైల్ ను విసిరికొట్టి తన ఆగ్రహాన్ని కొంత చల్లార్చుకున్నారట. ఇదే పరిస్థితి అధికార పార్టీలో ఉన్న మెజారిటి ఎమ్మెల్యేలు ఎదుర్కొంటున్నారని టాక్. ఇక గెలిచిన హస్తం పార్టీ ఎమ్మెల్యేల పరిస్థితి ఇలా ఉంటే.. పార్టీ పదవులకోసం గాంధీభవన్ లో నేతలు ధర్నాలకు దిగుతున్నారు. ఏకంగా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు..పార్టీ పదవుల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని గాంధీభవన్ లో ధర్నాకు దిగడం పార్టీలో హాట్ టాపిక్ గా మారింది. అంతేకాదు పార్టీ రాష్ట్ర ప్రెసిడెంట్, సీఎం, కొందరు మంత్రులు తమ వారికే పదవులు కట్టబెడుతున్నారంటూ ఆమె బహిరంగంగా టార్గెట్ చేయడంతో అధికారంలో ఉన్న హస్తం పార్టీ పరువు గాంధీభవన్ గేట్ దాటిందనే చర్చ నడుస్తోంది. పార్టీ కార్యవర్గంలో కూడా పార్టీకి పనిచేసిన వారికి కాకుండా..పదవుల్లో ఉన్న కొందరు? తమ వారికి పంచుతారని..పార్టీ ఎంపికను తప్పుబడుతూ సునీతా రావ్ రేపిన మంటలు హస్తం పార్టీ పెద్దలకు పెద్ద తలనొప్పిగా మారిందట. ప్రెసిడెంట్, సీఎం వాళ్ల మనుషులకే పదవులు ఇచ్చుకుంటే మరి పార్టీలో మిగతా వారి పరిస్థితి ఏంటంటూ గాంధీభవన్ లో కొందరు సీరియర్ నేతలు లోలోపల గొనుక్కొంటున్నారట. వీరి పరిస్థితి ఇలా ఉంటే..ఏడాదిన్నర అయినా..పూర్తి కెబినెట్ ను విస్తరించకపోవడంపై సీనియర్ ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారట. ఖాళీగా ఉన్న ఆరు బెర్త్ లకు డజన్ మంది ఎమ్మెల్యేలు గురి పెట్టుకుని కూర్చున్నారు. ఎవరికి వారు ఢిల్లీ పెద్దలను, సీఎం, సీనియర్ మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. కులాలు, ప్రాంతాలు, ఆర్థిక, అంగ బలం.. ఇలా తమ క్వాలిటీస్ ను ఢిల్లీ పెద్దల చెవికి తాకేలా ఎవరికి వారు లాబీయింగ్ చేసుకునే పనిలో ఉన్నారు. ఇంత జరగుతున్నా క్యాబినెట్ విస్తరణపై ఢిల్లీ నుండి గ్రీన్ సిగ్నల్ డైలీ సీరియల్ ను తలపిస్తుండటంతో కొందరు బయటికి అసంతృప్తిని వెళ్లగక్కుతుంటే..మరి కొందరు లోలోపలే అసంతృతో రగిలిపోతున్నా.. గాడ్ ఫాదర్లను నమ్ముకుని పెదవి దాటనీయడం లేదు. ఖాళీ ఖజానాతో..కష్టాలకు ఓర్చీ పాలన సాగిస్తున్నా.. వీటిని పట్టించుకోకుండా పదవులకోసం, నేతలు ఇంతగా పాకులాడుతారా..? ప్రభుత్వాన్ని ఓన్ చేసుకోకపోతే ఎలా?? ప్రభుత్వం అంటే తానొక్కడినే కాదని సీఎం రేవంత్ ఎమ్మెల్యేలకి నొక్కి చెప్తున్నారట. ఇలాగైతే ఎలా అంటూ సీఎం సైతం అసంతృప్తితో ఉన్నారన్న టాక్ విన్పిస్తోంది. ఇలా మొత్తానికి అధికార పార్టీలో సీఎం రేవంత్ రెడ్డి నుండి మొదలుకొని ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు? ఇలా అందరిలో..సంతృప్తి లెవల్ తగ్గిపోయి.

# రేషన్ బియ్యం అమ్ముకుంటే... కష్టాలే

అదిలాబాద్, మే 16, )ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడానికి రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుండగా.. కొందరు లబ్ధిదారులు, డీలర్లు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారు. దొడ్డు బియ్యం పంపిణీలో మొదలైన ఈ అక్రమాలు.. సన్న బియ్యం పంపిణీలోనూ కొనసాగుతున్నాయి. లబ్ధిదారులు బియ్యాన్ని దళారులకు అమ్ముకుంటున్నారు. అధికారులు అక్రమాలకు పాల్పడిన లబ్ధిదారుల రేషన్ కార్డులను రద్దు చేస్తున్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. పేద ప్రజల ఆకలి తీర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ఎంతో ప్రతిష్టాత్మకంగా సీఎం రేవంత్ రెడ్డి దీనిని సూర్యాపేట జిల్లాలో ఉగాది పర్వదినాన ప్రారంభించారు. దీని ద్వారా ఎంతో మంది పేదలు సంతోషంగా ఉన్నారు. దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం ఇవ్వడంతో.. తమకు ఆర్థికంగా కూడా ఎంతో భరోసా కల్పిస్తున్నట్లు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనిలో కొందరు మాత్రం అక్రమాలకు పాల్పడుతూ బియ్యాన్ని అమ్మేసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మొదట్లో సరఫరా చేసిన దొడ్డు బియ్యంలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. ఈ అవకతవకలకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. అయినప్పటికీ.. అక్రమార్కుల తీరు మాత్రం మారలేదు. వారు ఇప్పటికీ అడ్డదారులు వెతుక్కుంటూ, తమ పని కానిచ్చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారుప్రభుత్వం ప్రతి నెల రేషన్ డీలర్లకు సకాలంలో బియ్యం సరఫరా చేస్తుంది. అయితే.. బియ్యం అవసరం లేని లబ్ధిదారులు, రేషన్ డీలర్లు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారు. బియ్యం వద్దనుకునే లబ్ధిదారులు డీలర్లతో ముందుగానే ఒక అవగాహనకు వస్తారు. లబ్ధిదారులు దుకాణానికి వెళ్ళిన వెంటనే.. డీలర్ వారికి బియ్యం కావాలా, డబ్బులు కావాలా అని అడిగి, ఏదో ఒకటి గుట్టుచప్పుడు కాకుండా సర్దుబాటు చేస్తారు. కొందరు లబ్ధిదారులు బయోమెట్రిక్ యంత్రంపై వేలిముద్ర వేసి డబ్బులు



తీసుకుంటున్నారు. దొడ్డు బియ్యం తరహాలోనే సన్న బియ్యంలో కూడా అక్రమాలు కొనసాగుతున్నాయి. సన్న బియ్యం రుచిగా లేవని కొందరు, దొడ్డు బియ్యం తింటేనే కడుపు నిండుతుందని నమ్మే శ్రామికులు వాటిని దళారులకు కిలోకు రూ. 25-30 చొప్పున అమ్ముకుంటున్నారు. ఈ పరిస్థితి చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఈ అక్రమాలలో డీలర్ల తప్పు ఎంత ఉందో, లబ్ధిదారుల ప్రమేయం కూడా అంతే స్థాయిలో ఉందని చెప్పవచ్చు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వాటిలోని లోపాలు, పర్యవసానాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తే ఇలాంటి అక్రమాలను నివారించవచ్చు. మంచిర్యాల జిల్లా, తాండూరు మండలంలోని అచ్చలాపూర్‌లో.. అధికారులు 11 మంది లబ్ధిదారుల రేషన్ కార్డులను రద్దు చేశారు. వీరు దళారులకు బియ్యం విక్రయించినట్లు గుర్తించారు. ప్రస్తుత పరిస్థితుల్లో.. రేషన్ కార్డు ఒక ముఖ్యమైన పత్రంగా పరిగణించబడుతోంది. అనేక సంక్షేమ పథకాలకు ఇది ప్రామాణికంగా ఉపయోగపడుతుంది. అలాంటిది రద్దు అయితే.. లబ్ధిదారులు అనేక పథకాలు కోల్పోవాల్సి వస్తుంది. కళ్యాణలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్ళు, పింఛన్లు, ఆదాయ ధ్రువీకరణ పత్రం..ఇతర ముఖ్యమైన పత్రాల కోసం కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కాబట్టి, లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించుకుంటేనే ప్రయోజనకరంగా ఉంటుంది. అక్రమాలకు పాల్పడే రేషన్ డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామని నిర్మల్ జిల్లా ఇన్చార్జి డీఎస్ఓ కోమల్ రెడ్డి హెచ్చరించారు. సంక్షేమ పథకాలను లబ్ధిదారులు తమ కుటుంబ సంక్షేమం కోసం మాత్రమే ఉపయోగించాలని, లబ్ధిదారులు బియ్యం విక్రయిస్తే వారి రేషన్ కార్డులను రద్దు చేయడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# వివాదాల్లో వేములవాడ రాజన్న ఆలయం



కరీంనగర్, మే 16, కోరిన కోర్కెలు తీర్చే కోడె మొక్కుల రాజన్న ఆలయం చుట్టూ రాజకీయ వివాదం మొదలైంది. ఆలయ విస్తరణపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం కాస్త వేములవాడ బంద్ కు దారి తీసింది. ఆలయాన్ని అభివృద్ధి చేస్తామంటే అభ్యంతరం ఎందుకంటు అధికార పార్టీ విపక్షాలను ప్రశ్నిస్తుంటే..అసలు సర్కార్ నిర్ణయమే తప్పంటున్నారు అఖిల పక్ష నేతలు. ఇంతకీ వేములవాడ రాజన్న ఆలయంపై నెలకొన్న వివాదం ఏంటి? అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చెప్తుంది? ప్రతిపక్షాలు చేస్తున్నా డిమాండ్ ఏంటి? భక్తి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆలయ విస్తరణపై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. వచ్చే నెల జూన్ 15 నుంచి విస్తరణ పనులను ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. గతేడాది నవంబర్ 20న సీఎం రేవంత్ రెడ్డి ఆలయ విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు 47 కోట్ల రూపాయల నిధులను కూడా మంజురు చేశారు. వేములవాడ ఆలయ విస్తరణ కోసం 2025-2026 బడ్జెట్ లో దాదాపు 100 కోట్లను కేటాయించారు. శృంగేరి పీఠాధిపతుల పర్యవేక్షణలో ఆలయ విస్తరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆలయ విస్తరణ పనులు చేపడితే..భక్తుల దర్శనాలకు ఇబ్బంది కలగకుండా వేములవాడ ఆలయానికి దగ్గర్లో ఉన్న భీమేశ్వరాలయంలో దర్శనాలను కొనసాగించాలని నిర్ణయించడంపై విపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గుడిని మూసేసి విస్తరణ చేపడుతామంటే కుదరదని అఖిల పక్ష నేతలు ఆందోళనలు కొనసాగిస్తుండడంతో రాజన్న ఆలయం చుట్టూ రాజకీయ వివాదం మొదలైంది. వేములవాడ రాజన్నను నిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకుంటారు. ఇక ప్రత్యేక రోజుల్లో అయితే లక్షలాది మంది భక్తులు బారులు తీరుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. దేవాలయ ప్రధాన గర్భాలయం, మండప భాగాన్ని మెరుగు పరిచి, పురాతన నిర్మాణాలకు ఇబ్బంది కలగకుండా చుట్టూ కొత్త మండపాన్ని నిర్మిస్తారు. పాత నిర్మాణాన్ని అనుసరిస్తూ..కొత్త నిర్మాణంతో ఆలయాన్ని విస్తరిస్తారు. ఆలయంతో పాటు ధర్మగుండం, గుడి చెరువు ఇలా మొత్తం 35 ఎకరాల పరిధిలో నిర్మాణాలు చేపట్టనున్నారు. ఇప్పుడున్న ప్రాకారాలను విస్తరించడంతో పాటు స్వామి వారి కోనేరు, కళ్యాణకట్ట, కోడె మొక్కులు చెల్లించే దారి, అన్నదాన సత్రం, వసతి గృహాలు ఇలా అన్నీ ఒకే కాంప్లెక్స్ లో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. అయితే అన్ని ఒకేసారి కాకుండా దశల వారీగా నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆలయ విస్తరణ పనులు దాదాపు ఏడాది పాటు కొనసాగే అవకాశం ఉండడంతో జూన్ నెలలో భీమేశ్వరాలయంలో అభిషేకాలు, అన్నపూజాలు, కోడె మొక్కులు జరిపించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే పునర్నిర్మాణం పేరిట ఆలయాన్ని మూసి వేయొద్దంటు డిమాండ్ చేస్తున్నారు రాజన్న ఆలయ రక్షణ సమితి నాయకులు. రాజన్న ప్రధాన ఆలయంలోనే భక్తులకు అనుమతించి విస్తరణ పనులు చేపట్టాలని విపక్షాలు కోరుతున్నాయి. అలాగే ఆలయ పరిసర ప్రాంతాల్లో అన్యమత ప్రార్ధనా మందిరాలు లేకుండా చూడాలంటున్నారు బిజెపి నేతలు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బంద్ కు పిలుపునివ్వడంతో ఆలయ విస్తరణ పనులపై విమర్శలు పెరుగుతున్నాయి. అసలు ఆలయాభివృద్ధికి ఎన్ని కోట్లు నిధులు మంజురయ్యాయో, ఏ రకమైన డిజైన్లు ఖరారు చేశారో వెల్లడించకుండా జూన్ 15 నుంచి ఆలయాన్ని మూసి వేస్తామనడంపై బీజేపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఆలయ నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదంటున్న బీఆర్ఎస్? భక్తుల మనోభావాలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వం వ్యవహరించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ నేతలు చెప్తున్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలయ అభివృద్ధి పనులు చేపడుతుంటే బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతున్నారంటూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ విస్తరణ పనులు జరిగే సమయంలో స్వామి వారికి నిత్యం జరిగే పూజాకైంకర్యాలన్నీ యధావిధిగానే కొనసాగుతాయాని, ఆలయ మూసివేత ఉండదని స్పష్టం చేస్తున్నారు. రాజన్న ఆలయంలో చేసే పూజలను భీమేశ్వరాలయంలో ఎలా చేస్తారంటూ ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. గతంలో కాశీ, అయోధ్యలో దర్శనాలకు ఇబ్బంది లేకుండా చూసినట్లుగానే వేములవాడ విస్తరణ పనులు జరగాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇలా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య గుడి అభివృద్ధిపై తలో అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తుండడంతో..రాజన్న ఆలయం చుట్టూ రాజకీయం కొనసాగినట్లవుతోంది. అతిపెద్ద దేవస్థానంగా గుర్తింపు పొందిన వేములవాడ రాజన్న ఆలయంలో 1979లో జరిగిన పనులే తప్ప మళ్లీ ఇప్పటివరకు ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదు. రాజన్న ఆలయానికి భక్తుల సంఖ్య పెరగడం, ఆలయం ఇరుకుగా ఉండడంతో కొన్నేళ్లుగా భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015 జూన్ 18న సీఎం హోదాలో వేములవాడ రాజన్నను దర్శించుకున్న కేసీఆర్..ప్రతీ బడ్జెట్?లో 100 కోట్ల చొప్పున మొత్తం 400 కోట్లతో వేములవాడ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. ఆ తర్వాత వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ-వీటీడీఏని ఏర్పాటు చేశారు. కానీ ఆలయంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయాన్ని విస్తరించాలని నిర్ణయించింది. అయితే విపక్షాల అభ్యంతరాల నేపథ్యంలో ఆలయ విస్తరణ పనులు ఎలా కొనసాగుతాయో అన్న ఉత్కంఠ నెలకొంది. మరి భగవంతునికి..భక్తునికి ఇబ్బంది లేకుండా దర్శనాలు ఎలా జరుగుతాయో అనేది చూడాలి.

# మీరు ఎప్పుడూ కంప్యూటర్ ను చూస్తుంటారా? అయితే కంటి పట్ల ఈ జాగ్రత్తలు చాలా అవసరం

కంప్యూటర్లు ఈ రోజు మనం జీవిస్తున్న విధానాన్ని మార్చాయి, వాటిపై ఆధారపడటాన్ని ఒక క్షణం కూడా వదలకుండా ఉండటం అసాధ్యం. తత్ఫలితంగా, మనం అనివార్యంగా కంప్యూటర్ సిస్టమ్‌ను ఏదో ఒక విధంగా భానిసలం అవుతున్నాము. మిలియన్ల మంది ప్రజలు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఉపాధి పొందారు మరియు జీవన ప్రమాణం గతంలో కంటే ఎక్కువగా పెరిగింది. అందువల్ల, పని కోసం కంప్యూటర్లను ఉపయోగించడం మరియు కంప్యూటర్ స్క్రీన్‌ను ఎక్కువ కాలం చూడటం అత్యవసరం. కంప్యూటర్ వినియోగదారులు రోజుకు కనీసం ఎనిమిది నుండి తొమ్మిది గంటలు స్క్రీన్‌ను చూడాలి. వారి మిగిలిన సమయాన్ని సోషల్ మీడియా, ఆటలు మరియు వారి మొబైల్‌లలో వ్యక్తిగత సమాచారం కోసం సమయం వెచ్చిస్తారు. కంప్యూటర్ స్క్రీన్ పుస్తకం లాంటిది కాదు, ఎందుకంటే ఇది కాంతి–ఉద్గార పరికరం. పుస్తకం కాంతిని ప్రతిబింబించడం ద్వారా సమాచారాన్ని అందిస్తుంది. ఇది కళ్ళలో ఒత్తిడి మరియు అలసటకు కారణం. ప్రకృతి ప్రసాధించిన వరం మన కళ్ళు. చాలా సున్నితమైన ఈ కళ్ళకు ప్రతిబింబించే కాంతి మీద ఆధారపడుతుంది. అయినప్పటికీ, నేటి చాలా పరికరాలు కాంతి వనరు, ఇది కళ్ళను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ఈ ప్రభావం యొక్క ఫలితం కంప్యూటర్ దృష్టి సిండ్రోమ్ లేదా కంప్యూటర్ దృష్టి నష్టం. నేడు, ఈ సమస్య ప్రపంచవ్యాప్తంగా ఆరు మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తోంది. కంప్యూటర్ స్క్రీన్ చూడకుండా ఉద్యోగ నిర్వహణ సాధ్యం కాదు. ఈ పరిస్థితిలో కళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి మరియు మునుముందు వచ్చే సమస్యల నుండి రక్షణ అవసరం. నేటి వ్యాసం దీనిపై చాలా విలువైన సమాచారాన్ని అందిస్తుంది, మరియు దానిని అనుసరించడం ద్వారా మీరు కంటి భంగిమలను నివారించవచ్చు మరియు ప్రకృతి యొక్క ఈ విలువైన బహుమతిపై మీ కళ్ళను ఉంచవచ్చు. కంప్యూటర్ విజన్ సిండ్రోమ్ అంటే ఏమిటి? పేరుకు తగ్గట్లుగా ప్రకాశించే ఏదైనా స్క్రీన్‌ను స్థిరంగా చూడటం ద్వారా ఎదురయ్యే మొత్తం ఇబ్బందుల ద్వారా ఈ పేరును సంగ్రహించవచ్చు. సాధారణంగా నేత్ర వైద్య నిపుణులు ఈ పరిస్థితిని డిజిటల్ కంటి జాతిగా గుర్తిస్తారు. కంప్యూటర్ స్క్రీన్‌ను క్రమం తప్పకుండా చూసే 50% –90% మందికి ఈ సమస్య ఉందని పరిశోధకులు కనుగొన్నారు. ఈ సమస్యను పెద్దలు మాత్రమే కాకుండా, కంప్యూటర్ స్క్రీన్లు మరియు ఎక్కువ కాలం టీవీ చూసే పిల్లలు కూడా కవర్ చేయవచ్చు. ముఖ్యంగా కాంతి పరిమాణం ఎక్కువగా ఉంటే మరియు టీవీ కంప్యూటర్ స్క్రీన్‌ల వీక్షణ దూరం చాలా తక్కువగా ఉంటే, ఈ పరిస్థితి మరింత ఎక్కువగా ఉంటుంది. కంప్యూటర్ స్క్రీన్ దృష్టిని ఎలా ప్రభావితం చేస్తుంది? కంప్యూటర్ స్క్రీన్ దృష్టిని ఎలా ప్రభావితం చేస్తుంది? కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ ఉన్నవారు తమ అరచేతుల్లో ఒక చిన్న సూదితో గుచ్చినట్లుగా అనిపించవచ్చు మరియు లోపలి షాక్‌ని అనుభవిస్తారు. అరచేతిపై సూచించాల్సిన నరాలు దీనికి కారణం. అదేవిధంగా, ఒకే రకమైన పనిని ఓవర్‌లోడ్ చేయడం వల్ల పునరావృతమయ్యే గాయాల సమస్యలకు కూడా ఇది కారణం. కంప్యూటర్ విజన్ సిండ్రోమ్‌కు కూడా ఇలాంటి కారణం ఉంది. అంటే కళ్ళ నుండి అందుకున్న సమాచారం నిరంతరాయంగా మరియు ఎక్కువసేపు ఉపయోగించబడుతుంది, దీనివల్ల ఈ నరాలు విశ్రాంతి పొందుతాయి. కంప్యూటర్ స్క్రీన్‌ను నిరంతరం చూసేటప్పుడు, కళ్ళు ఈ భాగంపై దృష్టి పెట్టాలి మరియు ఎక్కువ సమయం ఈ భాగంపై దృష్టి పెడుతుంది. స్క్రీన్ మధ్యలో రాయడం లేదా ఇతర పనుల కోసం దృష్టిని కూడా మార్చండి. అలాగే, తెరపై నిరంతరం మారుతున్న దృశ్యాలకు అనుగుణంగా కంటి చూపు మారాలి. ఈ సాధారణ ఫంక్షన్ వాస్తవానికి చాలా క్లిష్టంగా ఉంటుంది, కంటి కండరాల యొక్క అధిక పనితీరు, మన శరీరంలోని కండరాలు ఏవైనా వాటి సామర్థ్యానికి మించి పనిచేస్తున్నప్పుడు నొప్పిని అనుభవించడం సాధారణం. కళ్ళ కండరాలకు కూడా ఇది వర్తిస్తుంది. కంప్యూటర్ విజన్ సిండ్రోమ్‌కు కారణమేమిటి? ఇవి చాలా సాధారణ కారణాలు× యాంటీ గ్లేర్ లేదా రిఫ్లెక్టివ్ గ్లాసెస్ స్థిరంగా ధరించడం లేదు× వయసు పెరిగే కొద్దీ సహజంగా కళ్ళను ప్రభావితం చేసే పనిచేయకపోవడం. సరిదిద్దని ఓక్యులర్ (విజన్) ఎటియాలజీలు× తగినంత



లైటింగ్ వ్యవస్థ మరియు ప్రకాశం
× మీ కంప్యూటర్ పరికరాల తెరల నుండి వెలువడే కాంతి ప్రకాశం
× కూర్చొనే భంగిమ సరిగా లేకుండా ఉండటం
కంప్యూటర్ విజన్ సిండ్రోమ్ యొక్క లక్షణాలు
× అస్పష్టమైన దృష్టి లేదా రెండు కళ్ళు మసకబారడం
× కళ్ళ అలసట
× కళ్ళ ముందు ఫ్లోటర్స్
× ఎర్రబడిన కళ్ళు
× పొడి కళ్ళు
× తలనొప్పి
× వెనుక లేదా మెడలో నొప్పి
కంప్యూటర్ విజన్ సిండ్రోమ్ డిటెక్షన్
నేత్ర వైద్యుడు రోగి కళ్ళను పరిశీలిస్తాడు మరియు చాలా సాధారణ పరిస్థితులను నమోదు చేస్తాడు. ఈ సమస్య ప్రాథమిక పరీక్షలో రోగి కంప్యూటర్ స్క్రీన్ నుండి రోగి ఎంత దూరం కూర్చున్నాడు మరియు స్క్రీన్ ఎలా చూస్తాడు వంటి వివరణాత్మక సమాచారాన్ని పొందుతాడు. రోగి ఎంతసేపు స్క్రీన్‌ను చూస్తాడు మరియు ఇతర లక్షణాలు ఏమిటో నేత్ర వైద్యులు సమాచారం పొందవచ్చు. ఒక వేళ మీకు కంప్యూటర్ విజన్ సిండ్రోమ్ ఉందని మీకు ఖచ్చితంగా తెలిస్తే, మీ దినచర్యను మార్చమని మీ డాక్టర్ మీకు సలహా ఇవ్వవచ్చు. కంప్యూటర్ విజన్ సిండ్రోమ్ చికిత్సకంప్యూటర్ విజన్ సిండ్రోమ్ ఉనికిని నిర్ధారించిన తర్వాత మీరు మీ నేత్ర వైద్యుడిని క్రమం తప్పకుండా సంప్రదించాలి మరియు నిపుణుల సలహాను పాటించాలి. ఇది ఇప్పటికే ఉన్న దృష్టి క్షీణించకుండా చేస్తుంది. ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా ఉండే అద్దాలు లేదా కాంటాక్ట్ లెన్సులు ధరించాలని నేత్ర వైద్య నిపుణులకు సూచించారు. కొంతమందికి, కంప్యూటర్ స్క్రీన్ చూడటానికి వైద్యులు ప్రత్యేక అద్దాలు ధరించమని సిఫారసు చేయవచ్చు. లేదా ఇప్పటికే ఉన్న అద్దాలను యాంటీ గ్లేర్ వంటి ప్రత్యేక లక్షణాలతో భర్తీ చేయడం మంచిది, ఇవి అధిక కిరణాలను ప్రతిబింబిస్తాయి, లేతరంగు లేదా గాజు రంగును కొద్దిగా మార్చగలవు. తీసుకోవలసిన కీలక చర్యలుకానీ ఈ సమస్యకు చికిత్స చేయడానికి అద్దాలు మాత్రమే మార్చడం సరిపోదు. బదులుగా, ఇంకా కొన్ని చర్యలు తీసుకోవలసి ఉంది. వీటిలో ముఖ్యమైనవి:× మీ కంప్యూటర్ స్క్రీన్ ముందు లైట్లను మార్చి, కాంతిని నేరుగా కంటికి ప్రతిబింబించేలా చేయండి లేదా కంప్యూటర్ స్థానాన్ని సర్దుబాటు చేయండి, తద్వారా కాంతి మీ కళ్ళకు ప్రత్యక్షంగా ప్రతిబింబించదు. × విండో వెనుక కూర్చుంటే, ఇప్పుడు ఎదురుగా కూర్చుని కిటికీ నుండి వచ్చే కాంతిని కంటి లేదా తెరపై నేరుగా మార్చండి. కప్పు లైట్ల ప్రభావాన్ని పెంచే లేదా తగ్గించగల మసకబారిన స్విచ్‌లతో సహా.
× మీ కంప్యూటర్ స్క్రీన్ మీ కంటి స్థాయి కంటే కొంచెం తక్కువగా ఉందని నిర్ధారించుకోండి. మీ కళ్ళు స్థాయిగా ఉంటే స్క్రీన్ పై అంచు మంచిదని దీని అర్థం. స్క్రీన్ కంటి నుండి సుమారు 20–28 అంగుళాలు ఉండాలి.

# సుఖంగా నిద్రపోవాలంటే ఈ పోషకాంశాలు తప్పనిసరిగా తీసుకోవాలి



నిద్రను అదృష్టంగా పరిగణించవచ్చు. మనస్సు మరియు ఆనందించే నిద్ర దగ్గరి సంబంధం కలిగి ఉంటాయి. ఇది చూసిన మన పెద్దలు, 'కంగారుపడనివాడు శాంతితో నిద్రపోతాడు' అనే సామెత వాడారు. కానీ నిద్ర అనేది ఆందోళనకు కారణం కాకూడదు, కానీ శరీరంలో కొన్ని విటమిన్లు లేకపోవడం. కాబట్టి, మీరు నిద్రలేమితో బాధపడుతుంటే, మీ ఆరోగ్యాన్ని చెక్ చేయడం మరియు పోషక లోపం ఏదైనా ఉందో లేదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఆలస్యంగా నిద్ర వస్తుంది: మీరు ఈ కథనాన్ని రాత్రి రెండు గంటలకు చదువుతుంటే, ఈ సమయంలో మీరు మాత్రమే మేల్కొని ఉన్నారని తెలుసుకోండి. చాలా మంది నిద్రలేమి లేదా నిద్ర లేకపోవడం లేదా నిద్రలో లేచి నడవడం వంటి సమస్యతో బాధపడుతున్నారు. కానీ నిద్ర లేమి అనారోగ్యం యొక్క లక్షణం, ఇది కొన్ని వ్యాధుల ప్రమాదాన్ని మరియు ముఖ్యంగా మానసిక ఒత్తిడిని పెంచుతుంది. స్లీప్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక నివేదిక ప్రకారం, రాత్రికి ఏడు గంటల కన్నా తక్కువ నిద్రపోవడం మీ మరణ అవకాశాలను రెట్టింపు చేస్తుంది మరియు ఆరు గంటల కన్నా తక్కువ నిద్రపోయేవారి ద్వారా మరణించే అవకాశాలను పెంచుతుంది. నిద్రలేమికి కొన్ని పరోక్ష కారణాలునిద్రలేమికి కొన్ని పరోక్ష కారణాలు ఉన్నాయి. వీటిలో పనిపై ఒత్తిడి, అర్ధరాత్రి పని చేయలేకపోవడం మరియు నిద్రపోయేటప్పుడు స్మార్ట్‌ఫోన్‌కు బానిస. డాక్టర్ కూపర్ విటమిన్ సొల్యూషన్ పుస్తకానికి సహ రచయిత మరియు ఇంటర్న్. ఏరియల్ లెవిటన్ ప్రకారం, సాధారణంగా నిద్రలేమి విటమిన్ లోపానికి కారణమవుతుందనే వాస్తవాన్ని చాలా మంది విస్మరిస్తారు. మన ఆరోగ్యానికి అనేక రకాల పోషకాలు అవసరం, మరియు ఇవన్నీ సంపూర్ణ మరియు సౌకర్యవంతమైన నిద్రను పొందడం సాధ్యమే. మీకు నిద్రించడానికి ఇబ్బంది ఉంటే, నేటి వ్యాసంలో చెప్పిన సమాచారం సహజంగా ఈ సమస్యను తగ్గించడానికి సహాయపడుతుంది. రండి, చూద్దాం:రోగనిరోధక వ్యవస్థలో విటమిన్ సి పాత్ర చాలా ఉత్తమమైనది. నిద్ర అవసరం అని ఇంతకు ముందే మీకు తెలుసా? 2014 లో ఖబూా నాఔఇ పత్రికలో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, వారి రక్తంలో విటమిన్ సి తక్కువ స్థాయిలో ఉన్నవారు నిద్రించడానికి ఇబ్బంది పడుతున్నారు మరియు రాత్రి సమయంలో చాలా సార్లు మేల్కొంటారు. కాబట్టి నిద్రలేమి ఉన్నవారికి వారి ఆహారంలో తగినంత విటమిన్ సి ఉండాలి. ఐరన్ఐరన్ప్రతి కణానికి రక్తంలో ఆక్సిజన్ పంపిణీ కావాలంటే, రక్తంలో తగినంత ఇనుము ఉండాలి. ఇనుము లేని ఎర్ర రక్త కణాలు కూడా కూలిపోతాయి, తద్వారా వాటి పనితీరును ప్రభావితం చేస్తుంది. దీన్ని రక్తహీనత అంటారు. రక్తహీనత ఉన్నవారు త్వరగా అలసిపోతారు మరియు దృఢత్వం ఉండదు. కొంతమందికి రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్ ఉండవచ్చు. సమస్య కాలులో ఒక చిన్న సూది కుట్లు మరియు ఈ అనుభవమంచానికి వెళ్ళదు. అందువల్ల, ఇనుము అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. 'పాపాయి ది సెయిలర్ మ్యాన్' అనే కార్టూన్ చూసిన వారికి, ఆకుకూరలు తిన్న వెంటనే పాపాయి పాలక్ బలంగా ఎదగడం చూడటం ఫన్నీగా ఉంటుంది. కానీ వాస్తవానికి పాలక్ ఆకుకూరల్లో ఐరన్ కంటెంట్ రక్తం పని చేయడానికి సహాయపడుతుంది. డాక్టర్ లెవిటన్ తోటి మరియు ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్. రోమి బ్లాక్ ప్రకారం, ఇనుము లోపం సాధారణం. ఈ లోపం ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మీకు ఐరన్ కంటెంట్ ఉంటే, మీరు పాలక్, కాయధాన్యాలు, కాలేయం, చిక్కుళ్ళు, ఎర్ర మాంసం, గుమ్మడికాయ గింజలు, క్వినోవా, టర్కీ చికెన్ వంటి పాల ఉత్పత్తులను తినవచ్చు. మీకు ఇనుము లోపం ఉంటే, ఇనుము కలిగిన అదనపు మందులు తీసుకోవాలని మీ డాక్టర్ మీకు సలహా ఇవ్వవచ్చు. మెగ్నీషియంమెగ్నీషియంమెలటోనిన్ ఉత్పత్తి చేయడానికి మెగ్నీషియం అవసరం, ఇది మాకు నిద్రించడానికి సహాయపడుతుంది. ఇది కండరాల తిమ్మిరి నుండి ఉపశమనం పొందటానికి సహాయపడుతుంది

# డైలీ డిటాక్స్: గోరువెచ్చని నిమ్మరసంలో పసుపు పొడి తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు!



మీరు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరిస్తున్నారా? మీరు ఉదయం లేచిన వెంటనే టీకి బదులుగా కాఫీ మరియు ఇతర ఆరోగ్యకరమైన పానీయాలు తాగుతున్నారా? మీకు ఉదయం నిమ్మరసం త్రాగే అలవాటు ఉందా? అయితే మీరు మీ డైలీ కార్యక్రమంలో గోరువెచ్చని నిమ్మరసంలో పసుపు కలిపి తీసుకోవచ్చు. సాధారణంగా నిమ్మరసం శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. అలాగే పసుపు పొడి కలపడం వల్ల కలిగే ప్రయోజనాలను రెట్టింపు చేయవచ్చు. ముఖ్యంగా మీరు రోజంతా చురుకుగా ఉండాలన్నా మరియు శరీరాన్ని రోజూ శుభ్రం చేయాలని అనుకుంటే నిమ్మరసంలో పసుపు పొడి వేసి తాగండి. మంచిది, ఇప్పుడు మీరు ప్రతి ఉదయం నిద్ర లేచిన వెంటనే వెచ్చని నిమ్మరసంలో కొద్దిగా పసుపు పొడి తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు పొందుతారో చూద్దాం. ప్రయోజనం చ 1 పసుపు పొడి లేదా నిమ్మరసం తీసుకోవడం వల్ల సాధారణంగా కొలెస్ట్రాల్ చేరడం నిరోధిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి మీరు ఉదయం ఈ పానీయం తాగి రోజు ప్రారంభిస్తే, మీరు ఊబకాయం నుండి బరువు తగ్గుతారు. 2 పసుపు పొడితో నిమ్మరసం కలిపి తాగడం వల్ల పిత్తాన్ని ఉత్పత్తి చేసే సామర్థ్యం మెరుగుపడుతుంది. మీలో జీర్ణవ్యవస్థ ఆరోగ్యకరమైన పనితీరుకు పిత్త అవసరం. ఇది శరీరం యొక్క జీవక్రియను కూడా పెంచుతుంది. ప్రయోజనం చ 3 శరీరం నుండి విషాన్ని తొలగించడానికి కాలేయం పిత్త నీటిని ఉపయోగిస్తుంది. అలాగే, పిత్తం కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఇంతలో, నిమ్మకాయలోని సిట్రిక్ యాసిడ్ ఆరోగ్యానికి సరైన పిహెచ్ స్థాయిని నిర్వహించడానికి సహాయపడుతుంది. నిమ్మకాయ కూడా సహజ దుర్గంధనాశని. కనుక ఇది శరీరంలోని విషాన్ని మూత్రం ద్వారా విడుదల చేస్తుంది. ప్రయోజనం చ 4 ఫ్రీ-రాడికల్స్ వల్ల కలిగే యాంటీఆక్సిడెంట్ నష్టం ఒకరి ఆరోగ్యం మరియు అకాల వృద్ధాప్యం కనిపించడానికి కారణం. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ-రాడికల్స్ ద్వారా శరీరాన్ని దెబ్బతినకుండా కాపాడుతుంది. ఈ యాంటీఆక్సిడెంట్లు పసుపు మరియు నిమ్మకాయలతో సమృద్ధిగా ఉంటాయి. ప్రయోజనం చ 5 మీకు ఆర్థరైటిస్ సమస్యలు ఉన్నాయా? అలా అయితే, కేవలం నిమ్మరసంలో పసుపు పొడి కలపండి. పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏజెంట్ కర్కుమిన్, దీర్ఘకాలిక ఇన్ఫ్లమేటరీ డిజార్డర్ రుమటాయిడ్ ఆర్థరైటిస్ లక్షణాలతో పోరాడటానికి సహాయపడుతుంది. 6 పసుపులో యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్ మరియు యాంటీ సూక్ష్మజీవుల లక్షణాలు ఉన్నాయి. ఈ పసుపును విటమిన్ సి మరియు పొటాషియం నిమ్మరసంతో కలిపి తాగడం వల్ల మీ శరీరానికి ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది. ఇది తరచుగా అనారోగ్యం నుండి ఉపశమనం కలిగిస్తుంది. ప్రయోజనం చ 7 పసుపులోని పదార్థాలు కొలెస్ట్రాల్ స్థాయిలపై మంచి ప్రభావాన్ని చూపుతాయని వివిధ అధ్యయనాలు సూచించాయి. కానీ ఏ స్థాయిలో తీసుకోవాలో స్పష్టంగా లేదు. అయితే, మీరు కొలెస్ట్రాల్ ను నివారించాలనుకుంటే, లేదా కొలెస్ట్రాల్ సమస్య నుండి బయటపడాలంటే, ప్రతిరోజూ ఉదయం నిమ్మరసంలో పసుపు పొడి కలిపి త్రాగాలి.శ్రీ ప్రయోజనం చ 8 పసుపును తినేటప్పుడు, ఇది మెదడులోకి రాకుండా కనిపించే న్యూరోట్రోఫిక్ కారకం అనే హార్మోన్ స్థాయిని పెంచడం ద్వారా న్యూరాన్ల క్షీణతను నిరోధిస్తుంది. తద్వారా అల్జీమర్స్ వ్యాధి ప్రభావాన్ని నివారిస్తుంది. ఇది పసుపులో కర్కుమిన్ జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. కాబట్టి మీ మెదడు మెరుగ్గా మరియు ఆరోగ్యంగా పనిచేయాలని మీరు కోరుకుంటే, పసుపు పొడి నిమ్మరసంలో కలపండి మరియు ప్రతి ఉదయం త్రాగండి. ప్రయోజనం చ 9 ప్రతిరోజూ ఎవరైనా నిమ్మరసంతో పసుపు పొడి కలిపి తాగినప్పుడు, చర్మం పొడిబారకుండా ఉంటుంది మరియు చర్మం అందంగా కనిపిస్తుంది. పసుపులోని యాంటీఆక్సిడెంట్లు కూడా వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తాయి. కాబట్టి మీరు ఎక్కువ కాలం యవ్వనంగా కనిపించాలంటే పసుపు పొడిని నిమ్మరసంతో కలిపి తాగాలి.


# మీరు తరచుగా తుమ్ములతో బాధపడుతున్నారా?

జలుబు, అలెర్జీ లేదా ఏదైనా వాసన కారణంగా చాలా మందికి తరచుగా తుమ్ము వస్తుంది. ఎప్పుడైనా ఈ రకమైన




వరుసగా తుమ్ములు వస్తుంటాయి. కొన్నిసార్లు ఈ తుమ్ము శ్వాస తీసుకోవడానికి ఇబ్బందికి కారణమవుతుంది.

తుమ్ము అనేది చికాకులు మరియు అంటు సూక్ష్మక్రిములను వదిలించుకోవడానికి శరీరం యొక్క సహజ మార్గం. ఇటువంటి ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవటానికి సహజమైన మార్గాలు ఖచ్చితంగా చేయవచ్చు. ఇది ప్రస్తుతం శీతాకాలం కాబట్టి, చాలా మంది జలుబు మరియు తీవ్రమైన తుమ్ముతో బాధపడుతుంటారు. ఈ వ్యాసం మీకు నిరంతర తుమ్ములు వస్తుంటే, వాటిని తగ్గించడానికి కొన్ని సహజ మార్గాలను వివరిస్తుంది. దీన్ని చదవండి, అనుసరించండి మరియు తుమ్మును నివారించండి. సిట్రస్ పండ్లుఫ్లేవనాయిడ్లు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, సిట్రస్ పండ్లైన నారింజ, నిమ్మకాయలు మరియు ద్రాక్షపండు వంటి వాటిలో నిర్దిష్ట మొక్కల రసాయనాలు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. ఇది శరీరంపై దాడి చేసే అవాంఛిత బ్యాక్టీరియా మరియు ఇతర అలెర్జీలతో పోరాడటానికి సహాయపడుతుంది. చలికాలం లేదా శీతాకాలంలో రోజూ ఈ పండ్లను తింటే మీ శరీరం మెరుగుపడుతుంది. జింక్ ఆహారాలుజింక్ ఆహారాలుజలుబు లేదా తుమ్ములు సమస్య ఉన్నవారికి జింక్ తినడం మంచిది. మీరు వెంటనే సమస్యను వదిలించుకోవాలని ఆలోచిస్తుంటే, జింక్ అధికంగా ఉండే ఆహారాలు లేదా సప్లిమెంట్లను తీసుకోండి. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది మరియు త్వరగా నయం చేస్తుంది. ఇటువంటి జింక్ చిక్కుళ్ళు, కాయలు, విత్తనాలు, ధాన్యాలలో పుష్కలంగా ఉంటాయి. గూస్బెర్రీ గూస్బెర్రీలో యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. దీన్ని గూస్బెర్రీ రూపంలో లేదా రసం రూపంలో తినవచ్చు. రోజుకు రెండు, మూడు సార్లు తరచుగా తుమ్ములు వస్తుంటే గూస్బెర్రీస్ తినడం వల్ల తుమ్ముల సమస్య నుండి త్వరగా బయటపడవచ్చు. నల్ల ఏలకులునల్ల ఏలకులుసుగంధ మసాలాలలో ఒకటి బ్లాక్ కార్డమమ్(బ్లాక్ ఏలకులు) అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. ఈ మసాలా భారతీయ వంటలో ఉపయోగించే ఒక సాధారణ పదార్థం. తుమ్ముతో బాధపడేవారు రోజూ రెండు, మూడు నోట్లో వేసుకుని నమలాలి. నల్ల ఏలకుల నూనె చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఎందుకంటే ఇది శ్వాస మార్గంలోని శ్లేష్మం ప్రవాహాన్ని సాధారణీకరించడానికి సహాయపడుతుంది. ఈ నూనెతో సున్నితంగా మసాజ్ చేయండి. అల్లం యాంటీ సెప్టిక్ లక్షణాలను కలిగి ఉంటుంది మరియు జలుబును నయం చేయడంలో సహాయపడుతుంది. ఒక బాణలిలో నీరు ఉడకబెట్టిన తర్వాత, 3 అంగుళాల పొడవున్న అల్లం వేడినీటిలో వేసి ఉడకబెట్టి, 2 టేబుల్ స్పూన్ల తేనె వేసి నిద్రవేళకు ముందు లేదా తుమ్ములతో ఇబ్బంది పడుతున్న సమయంలో త్రాగాలి. పవిత్ర తులసి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. తులసి ఆకు శక్తివంతమైన యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రమాదకరమైన ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. అందులో 1 కప్పు నీరు పోసి, 3–4 తులసి ఆకులను వేసి బాగా ఉడకబెట్టి రోజూ త్రాగాలి. మీరు 2–3 రోజులు తాగడం కొనసాగిస్తే, మీరు సానుకూల మార్పును చూడవచ్చు. వెల్లుల్లివెల్లుల్లిలోని పదార్థాలు ఇబ్బందికరమైన అలెర్జీ సమస్యతో పోరాడటానికి సహాయపడతాయి. వెల్లుల్లిలో ఒక ప్రత్యేకమైన పదార్థం అల్లిసిన్, శ్వాసకోశంలో శ్లేష్మం పెరగడాన్ని నివారిస్తుంది మరియు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కాబట్టి తుమ్ముల సమస్య నుండి బయటపడటానికి, కొన్ని వెల్లుల్లి పళ్ళ మధ్యన ఉంచండి తర్వాత బ్రష్ చేసి, శుభ్రం చేసుకోండి. గమనికజలుబు మరియు తుమ్ముల సమస్యను తగ్గించడానికి పైన పేర్కొన్నవి సహజమైన మార్గాలు. మీకు జలుబు లేదా తుమ్ముల సమస్య ఉంటే, అది వేరే సమస్యకు సంకేతం.




# పవన్ పూర్తిచేసే వరకూ చెప్పరా?



పవన్ కళ్యాణ్ 'హరిహరవీరమల్లు' చిత్రీకరణ పూర్తిచేయడంతో ఈ సినిమా సరైన రిలీజ్ తేదీ కోసం మేకర్స్ సెర్చ్ చేస్తున్నారు. ఆ తేదీ లాక్ అవ్వగానే అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ సినిమాకు సంబంధించి పవన్ డబ్బింగ్ పనులు పూర్తి చేయాలి. అందుకు పెద్దగా సమయం కేటాయించాల్సిన పనిలేదు కాబట్టి యూనిట్ రిలాక్స్ గా పోస్ట్ ప్రొడక్షన్ పనులు చేసుకుంటుంది. దీంతో 'ఓజీ'కి కూడా లైన్ క్లియర్ అయింది. ఈ సినిమా పెండింగ్ షూటింగ్ కూడా పవన్ పూర్తి చేసేస్తారని ఎదురు చూస్తోన్న తరుణంలో ఆయన షూట్ కు హాజరవుతున్నట్లు తెలుస్తోంది. పవన్ పోర్షన్ కి సంబంధించి ఇంకా ఎన్ని రోజులు షూట్ ఉంటుంది? అన్నది మేకర్స్ రివీల్ చేయలేదు. కానీ పవన్ కారణంగా ఆలస్యమవుతుందన్నది వాస్తవం. ఈ నేపథ్యంలో రిలీజ్ తేదీపై 'ఓజీ' టీమ్ సైలెంట్ గా ఉంది. పవన్ పోర్షన్ పూర్తయ్యేంతవరకూ రిలీజ్ తేదీని ప్రకటించ కూడదని మేకర్స్‌నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఎందుకంటే పవన్ ఎప్పుడు షూటింగ్ కి వస్తారో?ఎప్పుడు బ్రేక్ వేస్తారో? తెలియదు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ లో రిలీజ్ అనుకుంటున్నా తేదిని మాత్రం రివీల్ చేయకుండా హోల్డ్ లో పెట్టారు. ఒకవేళ షూటింగ్ అనుకున్న సమయంలో పూర్తయితే పర్వాలేదు. సెప్టెంబర్‌లోమంచి ముహూర్తం చూసి రిలీజ్ చేస్తారు. ఒకవేళ చిత్రీకరణ పూర్తి కాకపోతే మళ్లీ భంగ పాటు తప్పదు. ఇప్పటికే పలుమార్లు రిలీజ్ తేదీలు ప్రకటించి వాయిదా వేసుకున్న సంగతి తెలిసిందే. మళ్లీ అలాంటి పరిస్థితి ఎదురవ్వకూడదని పీకే సెట్స్ కి వెళ్లినా? అంతా కామ్ గా ఉన్నారు. పవన్ రీజాయిన్ అయినా మేకర్స్‌ఎలాంటి హడావుడి లేకుండా సైలెంట్ గా ఉన్నారు. పీకే జాయిన్ అయ్యారు కాబట్టి సెట్స్ నుంచి లీకులు ఎలాగూ వస్తాయి. అప్పటి వరకూ వెయిట్ అండ్ సీ.



# 'తమ్ముడు' రిలీజ్ డేట్ మారింది!

వరుస ఫ్లాప్‌లతో సతమతమవుతున్న హీరో నితిన్. భీష్మ తరువాత ఆ స్థాయి సక్సెని సొంతం చేసుకోలేకపోతున్నాడు. కొత్త కథలని నమ్మి చేసిన సినిమాలన్నీ వరుసగా ఫ్లాప్ అవుతుండటంతో జాగ్రత్త పడుతున్న నితిన్ ఈ సారి ఎలాగైనా హిట్‌ని దక్కించుకుని బలంగా కమ్ బ్యాక్ కావాలని పట్టుదలతో ఉన్నాడు. ఇందులో భాగంగా దిల్ రాజు నిర్మిస్తున్న 'తమ్ముడు'పై భారీ ఆశలే పెట్టుకున్నాడు. 'వకీల్ సాబ్' తరువాత స్టార్ హీరోల వెంట పరుగెత్తి ఏ హీరో కుదరకపోవడంతో నితిన్‌ని పట్టుకున్నాడు వేణు శ్రీరామ్. తను రూపొందిస్తున్న లేటెస్ట్ మూవీ 'తమ్ముడు'. పవన్ కల్యాణ్ హిట్ టైటిల్ కావడం, పవన్‌కు నితిన్ వీరాభిమాని కావడంతో ఈ మూవీపై పవన్ అభిమానులతో పాటు నితిన్ ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టుకున్నారు. నితిన్ కూడా ఈ సినిమాతో భారీ విజయాన్ని దక్కించుకోవాలని చూస్తున్నాడు. 'కాంతార' ఫేమ్ సప్తమిగౌడ హీరోయిన్‌గా



నటిస్తుండగా ఈ మూవీతో హీరోయిన్ లయ రీ ఎంట్రీ ఇస్తోంది. తను ఈ మూవీలో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్‌లో నటిస్తోంది. దిల్ రాజు, శిరీష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతంలో నితిన్‌కు 'శ్రీనివాస కల్యాణం'తో ఫ్లాప్‌ని అందించిన దిల్‌రాజు ఈ మూవీతో హిట్‌ని అందించాలనే పట్టుదలతో ఉన్నారట. అందుకే శ్రీరామ్ వేణుతో పక్కా కమర్షియల్ ఫ్యామిలీ యాక్షన్ డ్రామా కథని రెడీ చేయించి ఈ మూవీ చేశారని ఇన్ సైడ్ టాక్. ఇదిలా ఉంటే ఈ సినిమా రిలీజ్ కొంత కాలంగా వాయిదా పడుతూ వస్తోంది. యూనిట్ కూడా సినిమా రిలీజ్ ఎప్పుడు అని రీల్స్ చేశారంటే ఈ మూవీ రిలీజ్ కోసం టీమ్ ఎంతగా ఎదురు చూస్తుందో అర్థం చేసుకోవచ్చు. ఫైనల్లీ ఈ మూవీ రిలీజ్ డేట్ కన్ఫర్మ్ అయింది. ముందు డైరెక్టర్ శ్రీరామ్‌వేణు పుట్టిన రోజు సందర్భంగా ఓ వీడియోని విడుదల చేసి అందులో రిలీజ్ డేట్‌ని ప్రకటించడం తెలిపసిందే. జూలై 4న వస్తున్నాం అంటూ ప్రకటించారు. అయితే తాజాగా ఆ డేట్ మారినట్టుగా తెలుస్తోంది. తాజాగా ఈ మూవీని జూలై 24న రిలీజ్ చేయాలని దిల్ రాజు నిర్ణయించారట. ఈ డేట్‌ని టీమ్ అఫీషియల్‌గా త్వరలో ప్రకటించబోతోంది.

# ఆయనతో అదిరిపోయే సినిమా చేస్తా




ప్రస్తుతం టాలీవుడ్ లో మల్టీస్టారర్ల ట్రెండ్ నడుస్తోంది. ఏదైనా సినిమా గురించి ఆడియన్స్ మాట్లాడుకోవాలంటే సంథింగ్ స్పెషల్ ఉండాలి. అలాంటిది ఇండస్ట్రీలో ఏదైనా మల్టీస్టారర్ వస్తుందంటే దానికి అన్నింటికంటే ఇంకాస్త ఎక్కువ క్రేజ్ ఉంటుంది. ఆ క్రేజ్ కు కాస్త మంచి కంటెంట్ తోడైతే ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడం ఖాయం. అలనాటి కాలంలో ఎన్టీఆర్, ఏఎన్నార్ కలిసి దేవుడు చేసిన మనుషులు చేశారు. ఆ తర్వాత కృష్ణ- శోభన్ బాబు కలిసి ఎన్నో సినిమాలు చేశారు. కానీ ఆ తర్వాత జనరేషన్ లో వచ్చిన స్టార్లు మల్టీస్టారర్ సినిమాలు కాస్త తక్కువే చేశారు. 2013లో వెంకటేష్ సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాను మహేష్ బాబుతో కలిసి చేసి ఈ మల్టీస్టారర్ ట్రెండ్ ను మొదలుపెట్టాడు. ఆ సినిమాతో బ్లాక్ బస్టర్ ను అందుకున్న వెంకీ తర్వాత పవన్ కళ్యాణ్ తో కలిసి గోపాల గోపాల చేశాడు. ఆ తర్వాత కూడా వెంకీ పలువురితో కలిసి మల్టీస్టారర్లు చేశాడు. ఇప్పుడు త్వరలో వెంకీ ఓ యంగ్ హీరోతో కలిసి సినిమా చేస్తున్నట్టు సమాచారం. అయితే ఆ యంగ్ హీరో ఎవరో కాదు, టాలీవుడ్ టాలెంటెడ్ హీరో శ్రీవిష్ణు. రీసెంట్ గా సింగిల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన శ్రీవిష్ణు వెంకటేష్ కు వీరాభిమాని అనే విషయం తెలిసిందే. సింగిల్ సినిమా ప్రమోషన్స్ లో శ్రీ విష్ణు ఓ ఇంటర్వ్యూలో వెంకీతో తాను తప్పకుండా సినిమా చేస్తానని చెప్పాడు. రామ్ అబ్బరాజు మైత్రీ బ్యానర్ లో ఓ సినిమా చేయడానికి కథను రెడీ చేస్తున్నాడని, ఫస్టాఫ్ ఆల్రెడీ అయిపోయిందని, కథ పూర్తయ్యాక ఆయన్ని అప్రోచ్ అవుతామని, ఆయనకు కథ చెప్తే తప్పకుండా సినిమా చేస్తారనే నమ్మకం తనకుందని, అన్నీ కుదిరితే ఆ సినిమాను వెంకీతో చేస్తానని, ఒకవేళ ఆ సినిమా కాకపోయినా మరో సినిమా అయినా చేస్తానని, ఒక ఫ్యాన్ గా ఆయన్ని ఎలా చూడాలో తనకు బాగా తెలుసని, తమ కాంబోలో వచ్చే సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని శ్రీవిష్ణు వెల్లడించాడు.

# బాలీవుడ్ లో కళావతికి మరో బంపర్ ఆఫర్!



కీర్తి సురేష్ అలియాస్ కళావతి 'బేబీజాన్' తో బాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో వరుణ్ ధావన్ కి జోడీగా నటించింది. భారీ యాక్షన్ థ్రిల్లర్ గా రిలీజ్ అయిన చిత్రం మాత్రం ఆశించిన ఫలితాలు సాధించలేదు. దీంతో కళావతికి ఆరంభంలో చేదు అనుభవం తప్పలేదు. అయినా కీర్తికి కొత్త ఛాన్సులకేమి కొదవలేదన్నట్లు బ్యాక్ టూ బ్యాక్ ఛాన్సులందుకుంటుందనే ప్రచారం బాలీవుడ్ మీడియాలో పీక్స్ లో జరుగుతోంది. ఇప్పటికే కొన్ని ప్రాజెక్ట్ లకు సంబంధించి అగ్రిమెంట్ జరిగినట్లు వార్తలొస్తున్నాయి. ఆ సినిమాలేంటి? అన్నది బయటకు రాలేదు కానీ తాజాగా రాజ్ కుమార్ రావుకి జోడీగా మరో చిత్రంలో ఎంపికైనట్లు తెలుస్తోంది. విద్యా వ్యవస్థ నేపత్యంలో రాజ్ కుమార్ రావు హీరోగా ఓ సినిమాకు సన్నాహాలు జరుగు తున్నాయి. ఈ చిత్రాన్ని ఆయనే సొంత బ్యానర్లో నిర్మిస్తున్నారు. 'సెక్టార్ 36' ఫేం ఆదిత్యా నింబాల్కర్ తెరకెక్కిస్తున్నారు. ఇందులో హీరోయిన్ గా కీర్తి సురేష్ ఎంపికైంది. విద్యావ్యవస్థలో కుంభకోణాన్ని బయట పెట్టే పాత్రలో కీర్తి కనిపించనుంది. జూన్ లోనే చిత్రీకరణకు రంగం సిద్ధమవుతోంది. ఇదే నెలలో కీర్తి సీక్రెట్ గా ఉంచిన మరో ప్రాజెక్ట్ కూడా లాంచ్ అవుతుందని సమాచారం. మొత్తానికి అమ్మడికి తొలి సినిమాతో వైఫల్యం ఎదురైనా అవకాశాల పరంగా జోరందుకుంటుంది. ఇదే తరహాలో శ్రీలీల కూడా వరుస ఛాన్సులందుకుంటుంది. తొలి సినిమా రిలీజ్ కు ముందే రెండు..మూడు ప్రాజెక్ట్ లు రెడీగా చేతిలో పెట్టుకుంది. బాలీవుడ్ మేకర్స్ కూడా ఈ మధ్య కాలంలో సౌత్ భామలకు పెద్ద పీట వేస్తున్నారు. ట్యాలెంటెడ్ బ్యూటీలకు అవకాశాలు కల్పించడానికి ముందుకొస్తున్నారు. మునుపటి పరిస్థితికి పూర్తి భిన్నమైన సన్నివేశం బాలీవుడ్ మార్కెట్ లో కనిపిస్తోందిప్పుడు.



# పరిటాల ఇంటికి కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న, విమానయాన శాఖ మంత్రి రామమోహన్ నాయుడు.

- రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించి సమస్య పరిష్కరించండి
- తిరుపతి రైలును రామగిరి మీదుగా వచ్చేలా చూడండి
- రైల్వేశాఖ మంత్రికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తులు
- విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన మంత్రి సోమన్న





అనంతపురం(విజయ సారథి):రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని రైల్వే సమస్యల్ని ఎమ్మెల్యే పరిటాల సునీత రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్నకు విజ్ఞప్తి చేశారు. పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన రైల్వే మంత్రి సోమన్న ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంటికి వెళ్లారు. అనంతరం పరిటాల నివాసంలో కాసేపు సమావేశం అయ్యారు. ఎమ్మెల్యే సునీత, పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థను మంత్రి సోమన్న ఎంతో ఆప్యాయంగా పలుకరించారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గంలో ఉన్న రైల్వే విభాగానికి సంబంధించిన అంశాలపై ఎమ్మెల్యే సునీత వినతి పత్రం అందజేశారు. ధర్మవరం నుంచి నాగసముద్రం మధ్య డబ్లింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో చైనేజ్ 171/600 వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రాంతం చుట్టుపక్కల ఇందిరమ్మ కాలనీ, కేతిరెడ్డి కాలనీ, టిడ్కో గృహాలు, రేగాటిపల్లి గ్రామాల ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు రాకపోకలు సాగిస్తుంటారన్నారు. లెవల్ క్రాసింగ్ గేట్ ఏర్పాటు చేయకపోవడం వలన పెద్దవాళ్లు, స్కూల్ పిల్లలు, రోజు కూలీలు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఇటీవల కాలంలో కేతిరెడ్డి కాలనీ వద్ద రైలు పట్టాలపై కొన్ని దుర్ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఇక్కడ లెవల్ క్రాసింగ్ గేట్ లేక ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా రైల్వే మంత్రికి వినతి పత్రం అందజేశారు. కదిరిదేవరపల్లి రైలులో పావగడ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల ప్రజలు తిరుపతికి వెళ్లాలంటే కంబదూరు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, బళ్లారి, గుంతకల్లు, అనంతపురం మీదుగా ధర్మవరంకు 260 కిలోమీటర్లు దూరం చుట్టి రావాల్సి వస్తోందన్నారు. అలా కాకుండా కంబదూరు నుంచి పేరూరు, రామగిరి మీదుగా నాగసముద్రం గేట్ వరకు కొత్త రైల్వే లైన్ వేస్తే సుమారు 2 వందల కిలోమీటర్లు పైగా దూరం తగ్గడంతోపాటు ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. కావున కంబదూరు-నాగసముద్రం మార్గంలో కొత్త రైల్వే లైన్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తులపై మంత్రి సోమన్న సానుకూలంగా స్పందించారు. వెంటనే రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి.. వీటిని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామమోహన్ నాయుడు, ఇతర ఎమ్మెల్యేలు పరిటాల నివాసానికి విచ్చేసి అథిత్యం స్వీకరించారు.

## ఘనంగా వరుణ్ సూర్య ఏజెన్సీ పెట్రోల్ బంక్ ప్రారంభం.



కిర్లంపూడి(విజయ సారథి):కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామం నుండి ప్రతిపాడు గ్రామం వైపు వెళ్తున్న ఆర్ అండ్ బి రోడ్ లో శుక్రవారం వరుణ్ సూర్య ఏజెన్సీ పెట్రోల్ బంక్ ను జడ్పీటిడిపిమాజీ ప్రతిపక్ష నాయకుడు తోట నవీన్ ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు,పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, పట్టభద్రులు ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్, డి సి సి బి చైర్మన్ తుమ్మలబాబు, జ్యోతుల నవీన్ కుమార్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ముందుగా బొంకుఆఫీస్ రూమ్ ను యనమల రామకృష్ణుడు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేలు చేతుల మీదుగా పెట్రోల్, డీజిల్ బంకు లను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఇకనుండి వినియోగదారులకు బంకు యాజమాన్యం పెట్రోలు, డీజిల్ నాణ్యత కలిగిన సరుకు ను వినియోగదారులకు అందించినప్పుడే వారి యొక్క అభిమానం పలువురికి చాటినప్పుడే వ్యాపారం లాభసాటిగా సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజవర్గజనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లిరమేష్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యేఎస్ వి ఎస్ ఎన్ వర్మ, తోటసుబ్బారావునాయుడు,మిసాల రాజు, ఏళ్ల జగదీష్, గొంతెన సురేష్, బి. రాంబాబుమరియు పార్ట్నర్స్, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజవర్గ తెలుగుదేశం నాయకులు, శ్రేయోభిలాషులు, పార్టీ కార్యకర్తలు, కూటమి నాయకులు మరియు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సురప్పకట్ట చెరుపు ప్రాంతంలో ప్రజలకు ఆహ్లాదాన్ని అందిస్తాం

### సుందరీకరణ కోసం అటవీ ,మున్సిపల్ అధికారులతో సందర్శన ప్రతిపాదనలకు సిద్ధం

హిందూపురం మే16 హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ చొరవతో హిందూపురం పట్టణం సూరప్ప కట్ట చెరువు ప్రాంతంలో ప్రజలకు ఆహ్లాదకరమైన కనువిందుకులు కలిగిస్తూ త్వరలోనే ప్రాంతమంతా సుందరీకరణ చేస్తూ నీటితో నింపి బోటింగ్ పచ్చదనం పార్క్ వాకింగ్ ట్రాక్ ఇతరత్రా ప్రజలకు ఉపయోగమైనటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా అటవి శాఖ అధికారి మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు ఇతర అధికారంతో కలిసి సురప్పు కట్ట ప్రాంతాన్ని సందర్శించారు. చెరువు ప్రాంతమంతా చదును చేసి చక్కటి నీటితో నింపడం పచ్చదనంతో కళకళ లాడే విధంగా ఈ ప్రాంతమంతా తయారు చేసే విదంగాపచ్చదనంతో నింపడం ఇతరత్ర పనుల గురించి వేవ్ కన్సల్టెంట్ కంపెనీ తో డిజిటల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయమని తెలిపారు. అందుకు సంబంధించిన కన్సల్టెంట్ కంపెనీ వారు కూడా ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. త్వరలోనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వారికి సూచించారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ప్రభుత్వంతో మాట్లాడి అందుకు అవసరమైన నిధులు సమకూరుస్తున్నట్లు వారు తెలిపారు త్వరలోనే ఇవన్నీ పూర్తయి ప్రజలకు కనువిందు కలిగించే చక్కటి పర్యటన ప్రాంతంగా తయా రు చేస్తున్నట్లు వారు తెలిపారు

## యుద్ధాలను సమర్థవంతంగా ఎదుర్కొనే అత్యుత్తమ టెక్నాలజీ ప్రధాని మోదీ తీసుకొచ్చారు.. మంత్రి టి.జి భరత్




కర్నూలు(విజయ సారథి):భారతదేశంతో యుద్ధం చేయాలంటేనే పాకిస్థాన్ భయపడే పరిస్థితికి వచ్చిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో వీరోచితంగా పోరాడిన త్రివిధ దళాల సైనికులకు మద్దతుగా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రి టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదుల స్థావరాలను త్రివిధ దళాలు సమర్థవంతంగా ధ్వంసం చేశాయని అన్నారు. త్రివిధ దళాలతో పాటు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. పాకిస్థాన్ ఎలాంటి కుయుక్తులు పన్నినా ధీటుగా ఎదుర్కొనేలా ప్రధాని మోదీ టెక్నాలజీ తీసుకొచ్చారన్నారు. మరోసారి యుద్ధం చేయాలంటే పాకిస్థాన్ హడలెత్తిపోయే పరిస్థితి తీసుకొచ్చామన్నారు. ఆటం బాంబు వేసేందుకు పాకిస్థాన్ ఆలోచన చేస్తే..దాన్ని అమలు చేసేలోపే దాన్ని కూల్చేసే టెక్నాలజీ భారత్ వద్ద ఉందని మంత్రి టి.జి భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి వెంకటేష్, మాజీ మంత్రి కే.ఇ. ప్రభాకర్, ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి, బి.జే.పి జిల్లా అధ్యక్షుడు రామక్రిష్ణ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సురేష్

## వాహన పన్ను వెబ్సైట్ ద్వారా చెల్లించాలి..



భీమవరం మే16 (.)జిల్లాలో త్రైమాసిక పన్ను చెల్లించవలసిన వాహన యజమానులు వాహన వెబ్సైట్ నందు చెల్లించాల్సిందిగా జిల్లా రవాణా శాఖ అధికారి టి.ఉమా మహేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు, రవాణా శాఖ డిసెంబర్ 2, 2024 నుండి అన్ని కార్యకలా పాలు వాహన వెబ్సైట్ నేషనల్ సాఫ్ట్వేర్ నందు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వాహన త్రైమాసిక పన్ను చెల్లించాల్సిన వారు జూన్ 30, లోపు చెల్లించిన యెడల 25 శాతం పెనాల్టీతో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వాహన తనిఖీ అధికారి వాహనమును తనిఖీ చేసిన సమయంలో త్రైమాసిక పన్ను చెల్లించనట్లు గుర్తిస్తే వాహనమును సీజు చేయడంతో పాటు, 200 శాతం పెనాల్టీ విధించబడుతుందన్నారు. వాహన యజమానులందరు విధిగా త్రైమాసిక పన్ను చెల్లించాల్సినదిగా సూచించారు. పాఠశాలల యజమాన్యాలు బస్సు ఫిట్నెస్ ధ్రువీకరణ పొందిన తర్వాత మాత్రమే విద్యార్థులను బస్సుల్లో తీసుకెళ్లాలని తెలిపారు. తనిఖీ సమయములో ఫిట్నెస్ సర్టిఫికెట్ లేని యెడల వాహనమును సీజు చేయడం జరుగుతుందన్నారు. అలాగే కాంట్రాక్టు క్యారేజి బస్సుల మీద, గూడ్స్ క్యారేజిల మీద, స్కూల్ బస్సులమీద ప్రతి రోజు స్పెషల్ డ్రైవ్ చేయబడుతుందన్నారు. కావున వాహన యజమానులందరు తమ వాహనములు త్రైమాసిక పన్ను, ఫిట్నెస్, ఇన్సూరెన్సు, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలియజేసినారు.

## ఘనంగా టి.నర్సాపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు అడపా నాగరాజు పుట్టినరోజు వేడుకలు

ఏలూరు జిల్లా మే 16 )ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం టీ నర్సాపురం మండలంలోని జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పుట్టినరోజులు వేడుకలు పాల్గొన్న పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు.ఏజెన్సీ టైగెర్ కరాటం రాంబాబు.జనసేన జిల్లా కార్యదర్శి,ప్రధానకార్యదర్శులు గడ్డమనగు రవికుమార్,కరాటం సాయి.ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు అడపా నాగరాజు జన్మదిన వేడుకలను మండల జనసేన పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.మొదటగా టి.నర్సాపురం వద్ద పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికి పులా బోకేలతో సత్కరించారు.అనంతరం టి.నరసాపురం నుండి ఎపిగుంట మరియు శ్రీ రామ వరం వరకు కార్లు బైకులతో ర్యాలీ సాగింది.అనంతరం ఎపిగుంట గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయం కి అడపా నాగరాజు కూటమి నాయకులతో చేరుకున్న ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీరామవరం గ్రామం లో జనసేన మండల ప్రెసిడెంట్ నాగరాజు ఇంటి సమీపంలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు కార్యక్రమ వేదిక వద్దకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,కరాటం రాంబాబు,ముఖ్య నాయకులూ చేరుకున్నారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడారు టి.నరసాపురం లో జనసేన పార్టీ ని ఇంత బలంగా తయారు చేసిన మండల అధ్యక్షులు నాగరాజుకు మొదటగా పోలవరం నియోజకవర్గ నాయకులూ తరుపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.

## అనంత నగరంలో మంత్రి నారా లోకేష్ కు జన నీరాజనం

- ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కనివినీ ఎరుగని రీతిలో స్వాగతం.
- తపోవనం సర్కిల్లో భారీ గజ మాలలు వేసి అభిమానం చాటుకున్న దగ్గుపాటి



అనంతపురం(విజయ సారథి):ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి అనంతపురం నగరానికి వచ్చిన నారా లోకేష్ ఘన స్వాగతం లభించింది. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో కనివినీ ఎరుగని రీతిలో మంత్రి లోకేష్ కు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం గుత్తి పర్యటన ముగించుకుని నగరానికి చేరుకున్న మంత్రికి తపోవనం సర్కిల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి రెండు భారీ గజమాలలు వేసి అభిమానం చాటుకున్నారు. ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ మంత్రి లోకేష్ ముందుకు సాగారు. అనంతరం శ్రీనగర్ కాలనీలోని జీఎంఆర్ కాంపౌండ్ లో జరిగిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆ తర్వాత ఇటీవల మరణించిన మాజీ ఎంపీ సైఫుల్లా కుమారుడు కేఎం జఖీవుల్లా కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. అనంతపురంలోని వారి నివాసానికి వెళ్లిన మంత్రి ముందుగా జఖీవుల్లా చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళులు అర్పించారు. జఖీవుల్లా తండ్రి మాజీ ఎంపీ కేఎమ్ సైఫుల్లా ఇతర కుటుంబసభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులను ఓదార్చి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అక్కడి నుంచి మంత్రి నారా లోకేష్ తిరుగుపయనమయ్యారు. అనంతపురం నగరంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్న అన్ని కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలో అభివృద్ధి, రాజకీయ అంశాల గురించి మంత్రి లోకేష్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో చర్చించారు.

## విద్య నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుంది.:గ్రేట్ విజన్ సొసైటీ : జీవీఎస్ విద్యా దీపం.

తిరుపతి(విజయ సారథి):గ్రేట్ విజన్ సొసైటీ-జీవీఎస్ ప్రారంభించిన విద్యాదీపం ఈవెనింగ్ స్టడీ స్కూల్ ప్రోగ్రామ్ ఇటీవల విజయవంతంగా నడపబడుతూ ఉన్నది. ఈసందర్భంగావ్యవస్థాపకులుడాక్టర్. జీవి.సుబ్రమణ్యంబాబు, రామా నాయక్ తండాలో సాయంత్రం తల్లిదండ్రుల సమావేశంనిర్వహించారు. ఈ సమావేశానికి పరివర్తన సంస్థ అధ్యక్షులు అమర్నాథ్, మహిళాసంఘాలనాయకురాళ్లుయువరాణి, లలిత, కుమారి, రమణాయిక్ తండా జి వి ఎస్ విద్యా దీపం ఉపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న, మరియు కోఆర్డినేషన్ అసోసియేట్లు అశోక్ నాయక్, భాస్కర్ నాయక్ హాజరయ్యారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ, విద్యాదీపం ప్రారంభించక ముందు వారి పిల్లలు మొబైల్ ఫోన్లకు బాగా అలవాటు పడి, రోజంతావాటిలోనే కాలం గడిపేవారని,లేదా టీవీ కీ అతుక్కుపోయే వారిని ఇప్పుడు సాయంత్రాలు చదువుకు కేటాయిస్తూ తమ వ్యక్తిత్వాన్ని అభివృద్ధిచేసుకుంటున్నారనిచెప్పారు. పిల్లల్లో సృజనాత్మకత పెరిగిందని, కథలు చెబుతున్నారని, తమ భవిష్యత్ ఆశయాలను స్పష్టంగా చెప్పగలగుతున్నారని, మర్యాదగా ప్రవర్తిస్తున్నారని తెలియజేశారు. ఈ మార్పులు చూసి తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అలాగే రోజుకి 8 గంటలు కష్టపడి కేవలం రూ.150 సంపాదిస్తున్న మహిళల కోసం టైలరింగ్ వంటి ఉపాధి శిక్షణలు ఏర్పాటు చేయాలనే అభ్యర్థనను గేట్ విజన్ సొసైటీ సంస్థ ఫౌండర్ కం ప్రెసిడెంట్ డాక్టర్ జివిఎస్ బాబు దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఆయన, 2005 నుంచే మహిళలమరియుపిల్లలఅభివృద్ధికోసంపని చేస్తున్నామని,మహిళలహక్కులను కాపాడుతూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే మన సంస్థ లక్ష్యమని చెప్పారు. ఏ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసినటువంటి పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అమర్నాద్ మాట్లాడుతూ డి నోటిఫైడ్ సంఘాల ద్వారా మీ జీవన విధానంలో మార్పులు తీసుకొచ్చి మెరుగైన జీవనం జీవించడం కొరకు అలాగే సంఘాలు ఏర్పాటు చేసి సమిష్టిగా అందరూ ఎదగడానికి మా వంతు ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశానికి అనేక మంది పిల్లల తల్లిదండ్రులు హాజరై, తమ పిల్లల ఆలోచన విధానము క్రమశిక్షణ గుణగణాలు మరియు సత్ప్రవర్తన మార్చుతున్నందుకు సంస్థకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

## ఎస్సీ మహిళ యువతుల కు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి,

హిందూపురం మే16 నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ లో భాగంగా ఎస్సీ మహిళా యువతులకు ఉచితంగా రెండు నెలలపాటు టైలరింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్ ఎ సి అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హిందూపురం పట్టణంలోని ముక్కిడి పేటలో ఉన్న ఓల్డ్ ఎస్సీ హాస్టల్లో టైలరింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హులైన ఎస్సీ మహిళా యువతులు పదవ తరగతి సర్టిఫికెట్. ఆధార్ కార్డు. రెండు పాస్ ఫోటోలు తీసుకొని దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. రెండు నెలల శిక్షణ పూర్తి అయిన అనంతరం ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగానికి సిఫార్స్ చేయడం జరుగుతుందన్నారు

# డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ




తిరుపతి(విజయ సారథి):జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా,బాలకృష్ణ నాయక్ జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఎస్వి మెడికల్ కాలేజీ నుండి స్విమ్స్ సర్కిల్ వరకు జరిగింది.అనంతరం డెంగ్యూ పై ప్రతిజ్ఞ చేయించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారిగారు మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి నుంచి ఇప్పటి వరకు 59 డెంగ్యూ కేసులు జిల్లాలో నమోదు అయ్యాయి అన్నారు.డెంగ్యూ గురించి అవగాహన పెంచడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తొలిసారి గా 2010 మే 16 నుంచి జాతీయ డెంగ్యూ దినోత్సవంను ప్రారంభించారని వర్షాకాలం ముందు మరియు వర్షాకాలంలో డెంగ్యూ కేసులు పెరగడం వల్ల ప్రభుత్వం చర్య తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించడంకోసం ఈ డెంగ్యూ దినం ను ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని తెలియజేసారు.ఈ వ్యాధి వ్యాప్తి చెందే కాలం ప్రారంభమయ్యే ముందు ప్రజలకు అవగాహన కల్పించాలనేది దీని ముఖ్య ఉద్దేశ్యం. జూన్ మరియు సెప్టెంబర్ మధ్య డెంగ్యూ కేసులు తరచుగా పెరుగుతాయి కాబట్టి మే నెలను ఎంపిక చేశారు. స్థానిక మునిసిపాలిటీలు, పాఠశాలలు, ఆరోగ్య కార్యకర్తలు మరియు కమ్యూనిటీ సమూహాలు జ్ఞానాన్ని వ్యాప్తి చేయడానికి చేతులు కలుపుతున్నాయన్నారు.డెంగ్యూ జ్వరం అనేది డెంగ్యూ సోకిన ఏడిస్ దోమ కాటు ద్వారా వ్యాపించే వైరల్ ఇన్ఫెక్షన్ ఇది సాధారణంగా అధిక జ్వరం, కీళ్ల నొప్పులు, తలనొప్పి మరియు చర్మపు దద్దుర్లు కలిగిస్తుంది. కొన్ని తీవ్రమైన సందర్భాల్లో, డెంగ్యూ అంతర్గత రక్తస్రావం కలిగిస్తుంది మరియు ప్రాణాంతకం కావచ్చు అని తెలియజేసారు.అత్యంత ప్రమాదకరమైన భాగం డెంగ్యూ హెమరేజిక్ జ్వరం, ఇది షాక్ మరియు మరణానికి దారితీస్తుంది. పిల్లలు, వృద్ధులు మరియు బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారు ఎక్కువ ప్రమాదంలో పడతారు. డెంగ్యూను నివారించడానికి ఉత్తమ మార్గం దోమలు పెరగడం నివరించాలన్నారు. ఈ ఏడిస్ దోమలు ఎక్కువగా కూలర్లు, పూల కుండీలు, బకెట్లు మరియు మంచి నీటి ట్యాంకుల వంటి శుభ్రమైన, నిలిచిపోయిన నీటిలో సంతానోత్పత్తి చేస్తాయి. ఈ దోమలు సాధారణంగా పగటిపూట కుడతాయి. ఎవరికైనా డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే, వారు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి అని తెలియజేసారు.డెంగీ వ్యాధి నివారణకు ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అవి,మంచి నీటి ట్యాంకులనువారానికి ఒకసారి శుభ్రపరచి ఎండిన తరువాత నీటిని నింపుకోవడం చేయాలన్నారు.దోమల బారిన పడిన ప్రాంతాల్లో పురుగుమందులను పిచికారీ చేయడం వ్యాప్తి చెందుతున్న కాలంలో జ్వర క్లినిక్‌లను ఏర్పాటు చేయడం.సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంఈ కార్యక్రమలో జిల్లా డీఎల్ఎటిఓ డా,శ్రీనివాసులు రెడ్డి గారు, జిల్లా మలేరియా అధికారి డా ,రూప్ కుమార్,డి పి ఎం ఓశ్రీనివాసులు, డిప్యూటీ డిఎంహెచ్వో డా,మురళి కృష్ణ, కిరణ్ కుమార్ డిప్యూటి డెమో, బాబునె హు రెడ్డి హెచ్ యి ఓ, ఇతర అధికారులు సబ్ యూనిట్ అధికారులు, మలేరియా ఆఫీస్ సిబ్బంది, ఏఎన్ఎం,ఆశాలు పాల్గొన్నారు.

### సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి టి.జి భరత్.

కర్నూలు(విజయ సారథి): శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పరిశీలించారు. సీ.క్యాంపు రైతు బజార్లో మినిట్ టూ మినిట్ సీఎం చంద్రబాబు కార్యక్రమానికి అనుగుణంగా ఏర్పాట్లు ఎలా చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతు బజార్లో ఇంకా పెండింగ్‌లో ఉన్న పారిశుధ్య పనులు వెంటనే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ రైతు బజార్ విస్తరణకు సంబంధించి ముఖ్యమంత్రితో చర్చిస్తానని మంత్రి తెలిపారు.




# త్రివిధ దళాల కు ఆత్మీయ సంఘీభావం తెలుపుతూ తిరంగా ర్యాలీ విజయవంతం

కర్నూలు(విజయ సారథి):పాకిస్తాన్ ఉగ్రమూకల పై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో ఎన్డీఏ పక్షాలు చేపట్టిన తిరంగా యాత్ర లో భాగంగా శుక్రవారం కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద నుండి ప్రారంభమైన యాత్రకు పరిశ్రమల శాఖ మాత్యులు టి.జి.భరత్ పాల్గొని ప్రారంభించారు. తిరంగా యాత్రకు కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి ఆదోని నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి, బి.జే.పి జిల్లా అధ్యక్షులు రామక్రిష్ణ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సురేష్ తో పాటు కూటమి పార్టీల నాయకులు, కర్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర్ కి , వీరోచితంగా పోరాడి విజయం సాధించిన భారత త్రివిధ దళాల సైనికులకు మద్దతుగా ఆత్మీయమైన సంఘీభావం తెలియజేస్తూ జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కలెక్టర్ ఆఫీసు వరకు"తిరంగా ర్యాలీ" ని నిర్వహించడమైనది. కార్యక్రమంలోతెలుగుదేశంపార్టీ నాయకులువై.నాగేశ్వరరావు యాదవ్, కె.వి.సుబ్బారెడ్డి, నంద్యాల నాగేంద్ర, పద్మలతా రెడ్డి, పేరపోగు రాజు, నంది మధు, జేంస్, రామాంజనేయులు, పౌల్ రాజ్ మొదలగు వారు పాల్గొన్నారు.






# "బీట్ ది హీట్" స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అందర్నీ భాగస్వాములను చేయండి.

## టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల(విజయ సారథి):ఈనెల 17వ తేదీ మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ఈ మాసం "బీట్ ది హీట్" (వేడి ప్రభావాలను తగ్గించే అంశంపై) కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీఓలు, తహాశీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నుండి స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ పటిష్ట అమలుపై జిల్లాధికారులు, సంబంధిత మండల అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా "బీట్ ది హీట్" (వేడి ప్రభావాలను తగ్గించే అంశంపై) కార్యక్రమంలో అందరూ భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జనవరి మాసం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను, థీమ్ లో పేర్కొన్న అంశాలను ప్రతి కార్యాలయంలో గోడకు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జనవరి మాసంలో నూతన సంవత్సర క్లీన్ స్టార్ట్, ఫిబ్రవరి మాసంలో సోర్స్–రిసోర్స్, మార్చి మాసంలో "సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం – పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం", ఏప్రిల్ మాసంలో ఈ–చెక్ కార్యక్రమాల ద్వారా పరిశుభ్రత చర్యలు చేపట్టామన్నారు. ఈ మే మాసంలో "బీట్ ది హీట్" (వేడి ప్రభావాలను తగ్గించే అంశంపై) కార్యక్రమంలో అందరూ భాగస్వాములై ప్రభుత్వం జారీ చేసిన



ప్రతిజ్ఞను ప్రజలందరి చేత చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు.వేడి ప్రభావాలను తగ్గించడానికి ట్రాఫిక్ కూడళ్లు, మార్కెట్‌లు, బస్ స్టాప్‌లు, మతపరమైన ప్రదేశాలు, ఇతర పబ్లిక్ కాంగ్రిగేషన్ పాయింట్‌ల వద్ద షేడెడ్ నెట్‌లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భవనం వేడిని తగ్గించడానికి, జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి రూఫ్‌టాప్ గార్డెనింగ్, ప్లాంటేషన్ కార్యక్రమాలను ప్రోత్సహించాలన్నారు. ఇండోర్ ఉష్ణోగ్రతలను తగ్గించడానికి ప్రభుత్వ కార్యాలయాలు, గృహాల పైకప్పులపై సోలార్–రిఫ్లెక్టివ్ వైట్ పెయింట్‌లు వేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. నీటి సంరక్షణ కోసం పాఠశాలలు, కార్యాలయాలు మరియు ప్రభుత్వ భవనాలలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్ల వెంబడి, పాఠశాల ప్రాంగణాలు, ఉద్యానవనాలు, బహిరంగ ప్రదేశాలలో చెట్ల పెంపకం డ్రైవ్‌లను నిర్వహించాలన్నారు. సీనియర్ సిటిజన్లు, పిల్లలు మరియు బహిరంగ కార్మికుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించి, హీట్ స్ట్రోక్‌ల నివారణ మరియు ప్రథమ చికిత్సలపై అవగాహన కల్పించాలన్నారు. జంక్షన్లు, ఉద్యానవనాలు, ఆలయ పరిసరాలలో పక్షులు మరియు విచ్చలవిడి జంతువుల కోసం నీటితో నింపిన మట్టి గిన్నెలను ఏర్పాటు చేయాలన్నారు. వేడిని తగ్గించడం, పారిశుద్ధ్యం మరియు ప్రజా సంక్షేమంలో నిమగ్నమై ఉన్న ఫ్రంట్‌లైన్ కార్మికులు, వాలంటీర్లు, ఎస్ హెచ్ జి, ఎన్జీవోలు అందించిన సహకారాలను గుర్తించి బహుమతులను అందజేయాలన్నారు. పునరుత్పాదక శక్తి, వ్యర్థాల నిర్వహణ, వాతావరణంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. దీర్ఘకాలిక పర్యావరణ స్పృహను పెంపొందించడానికి ఉపశమనాన్ని కలగజేయలన్నారు. ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటీల కోసం ఎకో–కూల్ రూఫ్ టెక్నాలజీల వినియోగంతో పాటు సమ్మర్ డ్రైవ్‌లలో పబ్లిక్, ఇన్‌స్టిట్యూషనల్ ఈవెంట్‌లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను నిషేధించి, పునర్వినియోగ బాటిళ్లను ప్రోత్సహించాలన్నారు. పిల్లలలో వాతావరణ అవగాహన కలిగించడానికి "బీట్ ది హీట్" థీమ్‌పై పాఠశాల పోటీలు (డ్రాయింగ్, పోస్టర్–మేకింగ్, వ్యాసాలు) నిర్వహించాలన్నారు. కమ్యూనిటీ మరియు గృహ స్థాయిలలో స్వయంగా చేసే పద్ధతులతో సహా నీటి సంరక్షణ అవగాహన ప్రచారాలను ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, ఆటోలు మరియు వాట్సాప్ ల ద్వారా హీట్‌వేవ్ అవేర్‌నెస్ పోస్టర్‌లు మరియు ఆడియో సందేశాలను ప్రచారం చేయాలన్నారు. ట్యాంకులను రీఫిల్ చేయడం, షేడెడ్ ఎన్‌క్లోజర్‌లను నిర్ధారించడం మరియు వాటి పరిస్థితిని పర్యవేక్షించడానికి పశువైద్య బృందాలను చేర్చడం ద్వారా గ్రామీణ మరియు పెరి–అర్బన్ ప్రాంతాలలో పశువుల కోసం నీరు ఉండేలా చూడాలన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## – వేంపల్లి మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పనులను,ఉద్యాన పంటలను, నీటి నిల్వ కుంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప(విజయ సారథి):మెరుగైన జీవనోపాధి కోసం ఉపాధి హామీ పనులను వ్యవసాయ అనుబంధంగా వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు.శుక్రవారం వేంపల్లి మండలంలో ఉద్యాన పంట పొలాలను,ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులతో కలిసి పరిశీలించారు.ముందుగా వేంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా విస్తృతంగా పర్యటించి కాలి నడకన వెళ్లి గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులను ఆయన పరిశీలించారు. కూలీల సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీల కుటుంబ వివరాలు, ప్రభుత్వ నుంచి అందుతున్న పథకాలు,ఉపాధి హామీ కూలీల వేతనాలు, పని వేళలు, రోజుకు ఎంత మేరా పని చేస్తున్నారన్న తదితర విషయాలపై కూలీలతో ప్రత్యేకంగా మాట్లాడారు. తమకు రోజుకు రూ.290 నుంచి రూ.300 వరకు కూలి వస్తున్నట్లు వారు తెలిపారు. ఈ విధంగా వస్తున్న డబ్బులతో తమ కుటుంబాన్ని పోషించుకొంటున్నామని చెప్పారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ స్థానికంగా చేపడుతున్న ఉపాధి హామీ పనులను వినియోగించుకొని మెరుగైన జీవనోపాధి పొందాలని సూచించారు.ఉద్యాన పంటలైన చీని, నిమ్మ తోటలను,నీటి నిల్వ కుంటలను (వాటర్ హార్వెస్టింగ్ పాండ్స్) పరిశీలించారు.అక్కడి రైతులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతులు పంట పొలాలకు ఎలాంటి ఎరువులు, ఎలాంటి విత్తనాలు వాడుతున్నారని రైతులను అడిగి తెలుసుకున్నారు.పంటల సాగు, ఖర్చులు, మార్కెటింగ్, ఆదాయం, సాగునీరు తదితర వివరాలను ఆరా తీశారు. ఉద్యానవన పంటలు సాగు చేసే రైతులకు మరింత ప్రోత్సాహం అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు పంటల సాగుపై చర్చలు నిర్వహించాలన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచారం పరిజ్ఞానం



అందించాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖల పథకాలపై అవగాహన కల్పించి క్షేత్ర స్థాయి సమస్యలకు తక్షణం పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. అనంతరం ఇడుపులపాయలోని ట్రిబుల్ ఐటీ క్యాంపస్ లో పర్యటించి డైరెక్టర్ ఛాంబర్ లో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మౌలిక వసతులు, విద్యార్థుల సమస్యలపై ఆరా తీశారు.అనంతరం నెమళ్ళ పార్కును సందర్శించారు.అనంతరం పవిత్ర గండి పుణ్య క్షేత్రంలోని ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు.ఆలయ పర్యవేక్షకులు అర్చకులు ఆయనకు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. పూజా కార్యక్రమం నిర్వహించి అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.అనంతరం చక్రాయిపేట తహసిల్దార్ ఆఫీస్ లో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం నిర్వహించి గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, డ్వామా పిడి ఆదిశేషారెడ్డి,ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. ఏడుకొండలుమండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com